RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 279 పేజీలు - 08 సోమవారం 01 సెప్టెంబర్ 2025

## పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టిన సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును మంత్రి సీతక్క ప్రవేశపెట్టారు. మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు శాసన సభ ఆమోదం తెలిపింది. మున్సిపల్ చట్టసవరణ బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచనతో బిల్లుకు ఆమోదం తెలిపామని మంత్రి సీతక్క తెలిపారు. బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తూ చట్టసవరణను ప్రతిపాదిస్తున్నామని సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రపతి దగ్గర బిసి బిల్లు పెండింగ్‌లో ఉండడంతోనే సవరణ చట్టాలు తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు.

## విద్యకు, కేరళకు విడదీయరాని

# అనుబంధం




- విద్యకు ప్రాధాన్యతనిస్తున్న కేరళ దైవ భూమి
- కేరళ అమలు చేస్తున్న 'వయోజన విద్యా కార్యక్రమం' అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది
- తెలంగాణలో విద్యాశాఖను తీసుకునేందుకు నేతలెవరూ సుముఖత వ్యక్తం చేయడం లేదు
- కెసి వేణుగోపాల్ రచించిన పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్

**తొలి అక్షరం/కేరళ, ఆగస్టు 31:** దేశ భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్య ఒక్క టే మార్గమని, అందుకే తెలంగాణలో విద్యకు అత్యధిక ప్రాధాన్యమి స్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవం త్ రెడ్డి చెప్పారు. "విద్య అనేది మ నకు లభించిన ఒక గొప్ప బహుమ తి, విద్య అన్నది ఒక గొప్ప ఆయు ధం అదే అందరికీ గొప్ప శక్తి అని బ లంగా విశ్వసిస్తా" అని అన్నారు. కేరళలోని అలప్పుళ లో లోక్‌సభ సభ్యుడు, పబ్లిక్ అకౌం ట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ ప్రతిభ కన బరిచే విద్యార్థిని విద్యా ర్థులకు ఎం పీ మెరిట్ అవార్డులు 20 25 బ హూకరణ కార్యక్రమంలో ము ఖ్య మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యకు కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉందని, దేశంలో వంద శాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా కేరళ అన్ని రాష్ట్రాలకు ఆ దర్శంగా నిలుస్తోందన్నారు. అణిచి వేత, అన్యాయానికి గురవుతున్న బాధితుల గొంతుకగా వేణుగోపాల్ నిరంతరం నిరుపేదలు, అణగారిన వర్గాల పక్షాన నిలుస్తున్నారు. 10వ, 12 తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం 2006 లో ప్రారంభించి 19 ఏళ్లుగా పొం ధువల్ ఎంపీ మెరిట్ అవార్డులను బహూకరించడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. రానున్న రోజుల్లో విద్యకున్న ప్రాధాన్యత గురించి నేను ప్రతి సందర్భం లోనూ ప్రజలకు చెబుతుంటా. వి ద్యా రంగంపై ప్రభుత్వాలకు సరైన ఫోకస్ లేని కారణంగానే ప్రభుత్వం కన్నా ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఒక సవాలుగా తీసుకుని పనిచేస్తు న్నామని తెలిపారు. ఇప్పుడు తె లంగాణలో విద్యారంగాన్ని ఒక సవాలుగా తీసుకుని మిగతా2లో...

# టారిఫ్‌ల వివాదం..

## అమెరికాకు భారత్ షాక్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ:ఆగస్టు 31:** అమెరికా తెచ్చిన కొత్త నియమాల కారణంగా భారత్ అమెరికాకు మెయిల్ బుకింగ్స్‌లను ఆపేసింది. 100 డాలర్ల లోపు విలువ చేసే ఉత్తరాలు, డాక్యుమెంట్ల, కానుకలను బుక్‌చేయబోమని తపాలా సేవల శాఖ మిగతా2లో...

## బీసీ బిల్లుకు శాసనసభ

# ఆమోదం



### మున్సిపల్ బిల్లుకు సైతం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** తెలంగాణ రాష్ట్రంతో పాటు డిల్లీ కేంద్రంగా సంచలన రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేష న్‌పై గత ప్రభుత్వం విధించిన పరి మితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శా తం రిజర్వేషన్లు కల్పించింది. ఈ మేరకు అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆ మోదముద్ర పడింది. బీసీ బిల్లుతో పాటు పంచాయతీరాజ్ యాక్ట్ 285Aను మిగతా2లో...

## బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో

# పొన్నం VS గంగుల

- బీసీలపై మంత్రి పొన్నంకు అవగాహన లేదన్న బిఆర్ఎస్ సభ్యుడు గంగుల
- ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటన్న మంత్రి పొన్నం
- సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య వాగ్వాదం



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** రాష్ట్ర శాసనసభ సమావేశాల రెండో రోజు ఆదివారం పురపాలక చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బీసీలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవగాహన బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ అవగాహన లేదని వ్యాఖ్యానించడంతో సభలో ఒక్కసారిగా మంత్రులు, సభ్యులు తీవ్రంగా స్పందించారు. అదే సందర్భంలో మంత్రి పొన్నం ఘాటుగా స్పందిస్తూ ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటని జవాబిచ్చారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ అంశంపై వివరాల్లోకి వెళితే పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభలో మిగతా2లో...



## తిరుమల తిరుపతి దేవస్థానంకు

# భారీ విరాళాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** తిరుమల తిరుపతి దేవస్థానం కు భారీ మొ త్తంలో విరాళాలు అందాయి. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్ర ముఖులు, వ్యాపారవేత్తలు ఈవి రాళాలను టీటీడీ ఉన్నతాధికారు లకు అందజేశారు. తాళాలు అందజేసిన వారి వివరాలు ఇలాఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బి రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆదివారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ. 2,92,91,840 (రూ. 2.93 కోట్లు) ను విరాళంగా అందించింది. అదేవి ధంగా ఆర్.ఎస్.బ్రదర్స్ జ్యూ వెలరీ స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ బ ర్డ్ ట్రస్ట్ కు రూ. 1.10 కోట్లు విరాళంగా మిగతా2లో...

## కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్

# యుద్ధం చేయాల్సిందే



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో పెట్టి చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి ఆదివారమే ముహూర్తం ఖరారు చేసింది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధమయింది. కానీ బీఆర్ఎస్ వ్యూహంపైనే స్పష్టత లేదు. రిపోర్టును అసెంబ్లీలో పెట్టకుండా ఆపాలని హరీష్ రావు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతోనే వారి ఆత్మరక్షణ ధోరణి బయటపడిందేనే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీలో ఎలా ఎదుర్కొంటారన్నది ప్రధాన ప్రశ్న. కాళేశ్వరంలో జరిగిన ప్రతి తప్పులకు బాధ్యత కేసీఆర్‌దేనని రిపోర్టులో ఉంది. ఆయన ఇతరులతో తప్పులు చేయించారని తేల్చారు . అలాంటి సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తన వాదన గట్టిగా వినిపించాల్సి ఉంది. అసెంబ్లీకి వచ్చి..రిపోర్టుపై తన వాదన వినిపించడానికి అధికార పార్టీ అడ్డంకులు కలిగిస్తే ఆ విషయం ప్రజలు చూస్తారు. ఆ రిపోర్టును కేసీఆర్ చీల్చి చెండాడు తారని అందుకే మాట్లాడనివ్వడం లేదని నిర్ణయానికి వస్తారు. అప్పుడు ఆ రిపోర్టుపై ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతుంది. అలా కా కుండా అసలు అసెంబ్లీకే హాజరు మిగతా2లో...



## పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

- సండేస్ అండ్ సైక్లింగ్ విస్తృతం చేయాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమానికి రాష్ట్ర గవర్న ర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హా జరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. మిగతా2లో...

## రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** భారత ప్రధాని నరేంద్ర మోడి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తే బిసి రిజర్వేషన్ల బిల్లు పాస్ అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఇక్కడ ఎంత మొత్తుకున్నా ఏం కాదని అన్నారు. బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్ రెడ్డి నాలుగు సార్లు మాట మార్చారని మండిపడ్డారు. మార్చిలో బిల్లుకు, ఈ బిల్లుకు తేడా ఏంటో చెప్పాలని నిలదీశారు. మిగతా2లో...



## నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

- సభాసంప్రదాయం మర్చిపోయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- గంగులను ఒప్పించేందుకు మంచీచెడు చూస్తానని వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో సీఎం రేవంత్ తీరుపై తీవ్ర విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే చట్ట సవరణపై ఆదివారం అసెంబ్లీలో బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా2లో...



## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** తెలంగాణ అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. మిగతా2లో...

# టారిఫ్‌ల వివాదం..

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీచేసింది. 2020 జూలై 30 జారీచేసిన అమెరికా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నం. 14324 మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉత్తర్వు ఇదివరలో ఇచ్చిన 800 డాలర్ల మేరకు మినహాయింపును రద్దు చేసింది. జూలై 30న ట్రంప్ యంత్రంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు 29వ తేదీ నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న పార్శిళ్లపై అమెరికా కస్టమ్స్ సుంకాలు అమలులోకి వచ్చాయి. దీంతో అమెరికాకు పార్శిళ్ల బుకింగ్‌లను నిలిపేస్తున్నట్లు భారత తపాల శాఖ ప్రకటించింది. ఇదే కారణంతో ఇతర 25 దేశాలు కూడా అమెరికాకు పోస్టల్ సర్వీసులను నిలిపేశాయి.

# బీసీ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో ఆమోదం పొందాయి. తెలంగాణ శాసనసభలో ప్రవేశ పెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బి ల్లుతో పాటు పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. అంతకు ముం దు సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అ సెంబ్లీలో బిల్లుపెట్టి జీవో పాస్ చే యడానికి 20 నెలలు ఎందుకు సమయం వృధాచేశారని ప్రశ్నించా రు. బీసీ రిజర్వేషన్లపై తమిళ నాడులో అమలు చేసిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూ చిస్తూ మంత్రికి అవగాహన లేదంటూ వ్యాఖ్యా నించడంతో ఒక్కసారిగా అధికార పక్షం సభ్యులు అ భ్యంతరం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ అపశకునాలు మాట్లాడకుండా బీసీ రిజర్వేషన్ బిల్లు కు సహక రించాలని కోరారు. బీసీ కమిషన్ మాయమై పోయిందంటూ తప్పుడు ప్రచారం చేయొద్ద ని సూచిం చారు. భారీ ఆకారం ఉంటే చాలా అవగాహన ఉన్నట్టా అని గంగులకు చురకలంటించారు.

# తిరుమల తిరుపతి దేవస్థానంకు భారీ విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

అందించింది. ఆ సంస్థల ఎండీలు పొ ట్టి వెంకటేశ్వర్లు, సీర్న రాజ మౌళి, టి.ప్రసాదరావు, పొట్టి మాలతి లక్ష్మీ కుమారిలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీ డీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, అ ద నపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌ దరిలకు విరాళం డీడీలను అందజే శారు. అదే సమయంలో నర్సారా వు పేటకు చెందిన జె.రామాంజనే యులు శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్ష లు విరాళంగా అందించారు.

# కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్ యుద్ధం చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కాకపోతే.. బీఆర్ఎస్ వాదన ప్రజల్లోకి గట్టిగా వెళ్లదు.కాళేశ్వరం అంశంపై హరీష్ రావుకు ఎక్కువ స్పష్టత ఉంది. హరీష్ రావు పదేళ్ల కాలంలో తొలి విడతలో నీటిపారుదల మంత్రిగా చేశారు. రెండో విడతలో చేయలేదు..కానీ ప్రాజెక్టులపై ఆయనకు చాలా స్పష్టత ఉంది. ఆయన మాట్లాడవచ్చు. కానీ కేసీఆర్ మాట్లాడే మాటలకు.. హరీష్ మాట్లాడే మాటలకు వాల్యూయేషన్‌లో తేడా ఉంటుంది. ప్రతిపక్ష నేతగా హరీష్ రావు ఉన్నా కాస్త వెయిటేజీ వస్తుంది. కానీ పార్టీలో ఉన్న విలువ ప్రకారం చూసినా అసెంబ్లీలో ఆయన మాటలకు అంత విలువ రాదు.కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి ఇంత కన్నా గొప్ప అవకాశం రాదు. రాకపోతే పారిపోయారని అనుకుంటారు. ఆయనకు అనారోగ్య మని.. ఆ కారణంగా రాలేకపోతున్నారని అయినా బీఆర్ఎస్ కవర్ చేసుకోవడం లేదు. అసెంబ్లీలో కాళేశ్వరం రిపోర్టుపై కాంగ్రెస్ దాడిని సరిగ్గా ఎదుర్కోలేకపోతే.. ఆ ప్రభావం పార్టీపై.. కేసీఆర్ ఇమేజ్ పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. బీఆర్ఎస్ కు యుద్ధం చేయడం తప్ప మార్గం లేదు.

# పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పర్యావరణ హితానికి, పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకర మైన సైక్లింగ్ ను తెలంగాణలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు.భారత ప్రభుత్వం విస్తృతంగా చేప ట్టిన సండేస్ ఆన్ సైక్లింగ్ అనే కార్య క్రమాన్ని జాతీయ ఫిట్నెస్ ఉద్య మంలా తెలంగాణలో నిర్వహించా లని ఫిట్నెస్ కి డోస్ -అరగంట రోజ్ అన్న నినాదాన్ని విద్యార్థుల్లో యు వకుల్లో ఉద్యోగులు స్వచ్ఛంద సం స్థలు వివిధ వర్గాల ప్రజల్లో అవగా హన కలిగించే కార్యక్రమాలు నిర్వ హించాలని ఆయన సూచించారు.క్రీడా కార్యక్రమాల్లో అందరూ పాల్గొ నడం వల్ల సామాజిక బంధాలను బలపరుస్తాయని ఆయన అన్నారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మా ట్లాడుతూ తెలంగాణ క్రీడా శాఖ ఆ ధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథా రిటీ జాతీయ క్రీడా దినోత్సవం తొ మ్మిది రోజులపాటు ఘనంగా నిర్వ హించి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడిందని అన్నారు.పసి వయసు పిల్లలనుండి పండు ముసలి వరకు తెలంగాణ క్రీడా శా ఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భా గస్వామ్యం కావడం హర్షనీయమ న్నారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ సీఎం రే వంత్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వ హించే కార్యక్రమాలకు దేశవ్యాప్తం గా ప్రశంసలు అందుతున్నాయని, సైక్లింగ్ క్రీడను మరింతగా ప్రోత్స హించే కార్యక్రమాలు విస్తృత స్థా యిలో చేపడతామన్నారు.

# లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

"కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్లు ఖర్చు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రాణహిత-చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారు. అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారు. ప్రాణహిత-చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పింది" అని అన్నారు.అయితే ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సిఎం కెసిఆర్ మార్చారని కమిటీ చెప్పిందని ఉత్తమ్ పేర్కొన్నారు. "మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. వ్యాప్కోస్ డిపిఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జివొ ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణ ఖర్చులను భారీగా పెంచేశారు. బ్యారేజ్‌లకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తవ్వాల్సి ఉంది. దాన్ని రూ.లక్షా 47 వేల కోట్లకు పెంచారు" అని ఉత్తమ్ వివరించారు.2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టిఎంసిలు మాత్రమే అని ఉత్తమ్ తెలిపారు. "కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టిఎంసిలు మాత్రమే లిఫ్ట్ చేశారు. 34 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇస్తామని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఎన్‌డిఎస్ఎఫ్‌పై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు బిఆర్ఎస్ మద్దతిచ్చింది. డ్యామ్‌కు, బ్యారేజ్‌కు తేడా లేకుండా పనులు చేశారని ఎన్‌డిఎస్ఎ నివేదికలో ఉంది.

# విద్యకు, కేరళకు విడదీయరాని అనుబంధం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్నామ ని గుర్తు చేశారు. తెలంగాణలో వంద అసెంబ్లీ ని యో జకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి. గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలు నిర్మి స్తున్నామని, ప్రతి పాఠశాలకు 200 కోట్ల రూపాయలు వెచ్చించి ఒక్కో క్యాంపస్ లో 2500 విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరిం చారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించి వం దేళ్లవుతున్న 2047 నాటికి బలమై న ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న ల క్ష్య సాధనలో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు దోహదపడాలన్న సం కల్పంతో 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా మా రాష్ట్రం లక్ష్యంగా నిర్దేశిం చుకుంది. ఉపాధి అవకాశాలు ఉ న్నప్పటికీ విద్యార్థుల్లో సరైన నైపు ణ్యత లేని కారణంగా నిరుద్యోగు లుగా మిగిలిపోతున్నారని, అం దు కే మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా లాంటి పారిశ్రామిక దిగ్గ జాలు, నిపుణులు, నిష్ణాతులతో కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించా మని పేర్కొన్నారు.మార్కెట్ లోకి అధునాతన కార్లు వ స్తున్న దశలో పాత అంబాసిడర్ కా ర్లను రిపేర్ చేసే మెకానిక్ కోర్సుల ను బోధించే ఐటీఐలను టాటా టె క్నాలజీస్ సంస్థ సీఎస్ఆర్ నిధుల తో వాటిని పూర్తిగా మార్చి వేసి అ డ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మా ర్చుతున్నాం.సౌత్ కొరియా లాంటి చిన్న దేశం ఒలింపిక్స్‌లో 32 పతకా లు సాధించగా, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణ పతకం సాధించలేకపో వడం విచారించదగిన విషయంగా ఆయన అభివర్ణించారు.తెలంగాణలో సంజయ్ గోయంకా లాంటి దిగ్గజాలతో తెలంగాణ స్పో ర్ట్స్ హబ్ ఏర్పాటు చేశాం. వారి నే తృత్వంలో యంగ్ ఇండియా స్పో ర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకా డమీ స్థాపిస్తున్నామని, యువతను క్రీడారంగంపై ఆసక్తిని పెంచడానికి కొరియా, ఆస్ట్రేలియా లాంటి దేశా ల్లోని యూనివర్సిటీలతో ఒప్పందం చేసుకున్నామన్నారు. దేశ భవిష్య త్తు యువతపై ఆధారపడి ఉందన్నారు 21 ఏళ్ళు వయసుంటే ఓటు హక్కు ను రాజీవ్ గాంధీ18 ఏళ్లకు తగ్గించి నట్టుగానే శాసనసభకు పోటీ వ యో పరిమితిని 25 నుంచి 21 సం వత్సరాలకు తగ్గించాల్సిన అవ సరం ఉందని, యువత తనలోని శక్తిని గుర్తించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.మొత్తం 3500 వి ద్యార్థినీ విద్యార్థులకు ఈ మెరిట్ అవార్డుల బహూకరించారు.ఈ కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్‌తో పాటు కేరళ మాజీ ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి జీజీ థామస్, డీఆర్డీఓ అగ్ని 4 మిసైల్ ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ డాక్టర్ టెస్సీ థామస్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన పలు వురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో పొన్నం VS గంగుల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టింది. ఈ బిల్లును ముఖ్యమంత్రి తరఫున పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన చర్చలో మున్సిపల్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థలన్నింటిలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తాము గట్టిగా సంకల్పించామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని గత ప్రభుత్వం చేయలేని పని తమ ప్రభుత్వం చేసిందని పొన్నం స్పష్టం చేశారు. అనంతరం జోక్యం చేసుకున్న గంగుల మాట్లాడుతూ బీసీలపై పొన్నం ప్రభాకర్‌కు వాస్తవం తెలీదని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర వివరణ ఇస్తే బాగుంటుందని కోరారు. ఈ దశలో గంగుల వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుబడుతూ బీసీల్లో అనుమానాలు కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని కోరారు. కేసీఆర్ కుటుంబం ఎవరినీ కలవని కుటుంబమని విమర్శించారు. **బీసీ బిల్లును స్వాగతిస్తున్నాం..** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బీసీ బిల్లును తాను సంపూర్ణంగా స్వాగతిస్తున్నానని, అయితే శాస్త్రీయ పద్ధతిలో చేయాలని మాత్రమే కోరుతున్నామని బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ వ్యాఖ్యనించారు. వెనుకబడిన కులాలను మోసం చేయవద్దని ఆనాడే చెప్పామని, తమ సూచనలు పరిగణనలోకి తీసుకుంటే ఎలాంటి చిక్కులు ఉండవని చెప్పామన్నారు. జీవో ఇవ్వకుండా గడచిన 22 నెలలు ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. సుమారు ఆరు కమిటీలు వేశారని, 2024 మార్చిలో బీసీ కమిషన్ ద్వారా జీవో తీసుకొచ్చారని చెబుతూ తదనంతరం బీసీ కమిషన్ మాయమైందని గంగుల అన్నారు. తర్వాత జీవో నెం.18 తీసుకొచ్చారని, ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వారా సర్వే చేస్తామన్నారని గుర్తు చేశారు. అనంతరం కలుగజేసుకున్న మంత్రి పొన్నం గంగుల కామెంట్లకు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. తనకు ఏమీ తెలీదని అనటం బిఆర్ఎస్ సభ్యుడు గంగుల అవివేకమని అన్నారు. ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటని పేర్కొన్నారు. గంగుల తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని గంగుల కామెంట్లను వెనక్కి తీసుకోవాలని కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా జోక్యం చేసుకుని సీనియర్ సభ్యుడిగా మంత్రిని ఆ విధంగా మాట్లాడడం సరికాదని, మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తప్పుపట్టారని అన్నారు. వెంటనే మీరు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నట్లు చెప్పాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభ్యుడు గంగుల ప్రభాకర్‌ను ఉద్దేశించి అన్నారు. ఇందుకు గంగుల స్పందిస్తూ తాను తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేయాలని కోరుతున్నానని అన్నారు. బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇలాగే జీవోలు ఇవ్వడం వల్ల రిజర్వేషన్ల అంశం న్యాయపరంగా నిలువ లేదని, అందుకే పార్లమెంటులో బిల్లు ఆమోదించి తద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు అమలు చేయడానికి సంపూర్ణంగా వీలుంటుందని తెలిపారు. ఇదే విషయం చెప్పాను తప్ప తాను గానీ, తమ పార్టీ గానీ బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించడం లేదని, అందరికన్నా తానే ఎక్కువగా సంతోషిస్తానని చెప్పారు. దీంతో సభలో కాసేపు వాగ్వాదం అనంతరం ఈ అంశంపై చర్చ ముగించారు.

# రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్ లో ఉందని తెలియజేశారు. 52 సార్లు ఢిల్లీకి పోయిన సిఎం ఏం చేశారు? అని రేవంత్ ఎందుకు మోడీని కలవలేదని ప్రశ్నించారు. మోడి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, బిసి రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలని కెటిఆర్ పేర్కొన్నారు.

**ఆ నిధులను పట్టణాలకు ఎప్పుడు ఇస్తారు: హరీష్ రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ ప్రగతిని బంద్ చేసిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఎప్పుడు పట్టణాలకు ఇస్తారని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును శాసన సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రసంగించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుద్ధం పడకేసిందని, మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని, జిన్నారం, ఇంద్రేశం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని నిలదీశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పెంచుకోవడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎంఎల్ఎలు ఉన్న సెగ్మెంట్లకు నిధులు ఎందుకు రద్దు చేశారని, నిధులు ఇవ్వకపోతే మున్సిపాలిటీలు ఎలా నడుస్తాయని హరీష్ రావు అడిగారు.

# నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన మాటలు తీవ్ర చర్చకు దారితీశాయి. దేవాలయంగా భావించే అసెంబ్లీలో.. మాజీ మంత్రి గంగులను ఒప్పించేందుకు సీఎం బేరసారాలకు దిగడం విమర్శలకు తావిచ్చింది.బీసీలకు బీఆర్ఎస్ చేసిన సంక్షేమం గురించి గంగుల మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలుగజేసుకున్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 42శాతం రిజర్వేషన్ బిల్లుపై బుజ్జగించేందుకు 'ఈ ఒక్క విషయంలోనైనా వాళ్ల (బీఆర్ఎస్) ఒత్తిడికి లొంగకు. ఏమన్నా మంచీచెడ్డ ఉంటే నేను చూసుకుంటా.నువ్ ఏం వాళ్లకు భయపడకు మిత్రమా.. మనం పాత మిత్రులమే కదా..? నీకు తెల్వంది ఏముంది? వాళ్ల ఒత్తిడికి లొంగకు.. వాళ్లకు ఇష్టం లేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తూ నవ్వుకున్నారు. సీఎం మాట్లాడిన ఈ మాటలు.. సోషల్ మీడియాలో చర్చకు దారి తీశాయి. 'నిండు సభలోనే పరోక్షంగా ముఖ్యమంత్రి లాబీయింగ్‌కు దిగారు' అంటూ మండిపడుతున్నారు.'బిల్లు ఆమోదం కోసం సభలో బీఆర్ఎస్ సభ్యుల కాళ్లావేళ్లా పడుతున్నాడు' అని రాసుకొస్తున్నారు. 'తనకు మద్దతు ఇస్తే.. మంచి-చెడు చూసుకుంటా' అంటూ శాసనసభలోనే బేరసారాలు చేయడం సిగ్గచేటని మరో నెటిజన్ అన్నారు. 'ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజు' అంటూ ఇంకో నెటిజన్ అభివర్ణించాడు. 'నిండు సభలోనే నిసిగ్గుగా బ్రీఫింగ్ చేస్తున్నారు..' అని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్యానికి మచ్చగా మారారని విమర్శిస్తున్నారు.

## 10 తర్వాత స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

**- తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు: కోమటిరెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** రాష్ట్రంలో 10వ తేదీ తర్వాత స్థానిక సంస్థలకు సంబంధిం చిన నోటిఫికేషన్ విడుదలవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కలకు సిద్ధంగా ఉన్నదని, తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. హైకోర్టు చెప్పిన ప్రకారం సెప్టెంబర్ 30వ తేదీలోపు తాము ఎన్నికలు ముగిస్తామని చెప్పారు.

# కాళేశ్వరం రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేసి.. అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో గందరగోళం నెలకొం ది. తమకు మైక్ ఇవ్వడం లేదని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చారు. అక్కడి నుంచి గన్‌పార్క్ వద్ద అమరువీరుల స్థూపం వద్దకు వెళ్లారు. కెటిఆర్, హరీష్‌రావు సహా బిఆర్ఎస్ ఎంఎల్ఎలు అక్కడ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అది ట్రాష్ రిపోర్ట్, అది చెత్త రిపోర్ట్ అంటూ బి ఆర్ఎస్ ఎంఎల్ఎలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై చర్చ జరగాలి అనుకుంటున్నప్పుడు తమకు మైక్ ఎందుకు ఇవ్వ ట్లేదని ఎంఎల్ఎ హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.


# గణేశ్ శోభాయాత్రలో అపశృతి.. నలుగురు దుర్మరణం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 31:** ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం తూర్పుతాళ్లలో విషాదం చోటు చేసుకుంది. గణేశ్ శోభా యాత్రలో ట్రాక్టర్ అదుపు తప్పి భక్తులపైకి దూసుకొచ్చింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ దుర్ఘటనలో మృతులను అదే గ్రామానికి చెందిన సూర్యనారాయణ(52), మురళి(33), నరసింహమూర్తి(32), దినేష్(10)గా గుర్తించారు.

# అయ్యప్ప యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మహాఅన్నదానం కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ పేర్ల సాయి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 31:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆదివారం అయ్యప్ప యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మహాఅన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ పేర్ల సాయి పాల్గొన్నారు పత్తి లక్ష్మణ్ ఆహ్వానం మేరకు తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి జర్నలిస్ట్ పస్తం సాంబ తో కలిసి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు సుమారు 500 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పత్తి లక్ష్మణ్ పేర్ల సాయి పస్తం సాంబ మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడాలని మన బేడ (బుడగ)జంగాలు కూడా ఈ సంవత్సరం తొర్రూర్ పట్టణంలో చాలా యూత్ గణపతి నవరాత్రులను ఘనంగా నిర్వహించిన దానికి అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పేర్ల సంతోష్, విగ్రదాత బసన్న బోయిన రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గొల్ల కురుమల యాదవ సదస్సును జయప్రదం చేయాలి

**● వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న**



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 31:** 42శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్లకురుమల యాదవులు ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని టీ పీసీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. నర్సింహులపేట లో గొర్రెల మేకల పెంపకందారుల మండలాధ్యక్షుడు భారీ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన గొల్లకురుమ యాదవుల సదస్సులో ఆదివారం పాల్గొని మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లోనూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఉన్నాయని, అలాగే బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో , స్థానిక సంస్థల్లో కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని యశోద గార్డెన్ లో సెప్టెంబరు 5న ఉదయం 11గంటలకు నిర్వహించనున్న గొల్లకురుమ యాదవ సదస్సును జయప్రదం చేయాలన్నారు. అనంతరం గొల్లకురుమల యాదవుల సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీ పీసీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, జిల్లా నాయకులు కట్టయ్య, గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల అధ్యక్షుడు భారీ రమేష్, నర్సింహులపేట యాదవ సంఘం కుల పెద్దలు రేఖ అయిలయ్య, సూరబోయిన మల్లయ్య, రేఖ శ్రీను, రాసమల్ల యాకయ్య, పున్నపుర్తి అయిలయ్య, నన్నబోయిన ఉమేష్, పలువురు పాల్గొన్నారు.

# ఆరెగూడెంలో కామ్రేడ్ గాదగాని మల్లయ్య 20వ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఆరెగూడెం గ్రామంలో కామ్రేడ్ గాదగాని మల్లయ్య 20వ వర్ధంతి జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణలు హాజరై మల్లయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి సభకు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల కర్ణాకర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ సమయుక్తంగా మాట్లాడుతూ ఆ రోజుల్లో గాదగాని మల్లయ్య సిపిఐ గ్రామ శాఖ స్థాపించి ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం కొట్లాడి ఇల్లు ఇప్పివ్వడంలో ముఖ్య పాత్ర పోషించి గ్రామంలో ఉన్న పాఠశాల గాని హనుమాన్ టెంపుల్ చెట్లు గాని ఇలాంటి స్థలంలో పెత్తన దారులు అక్రమానికి గురైతే కమ్యూనిస్టు పార్టీ పాత్ర పోషించి పోరాటాలు చేసి సాధించిన నాయకుడు గాధగాని మల్లయ్య వీరితో బోళ్ల గౌరయ్య,గాజుల అంజయ్య, రాజమల్లు, తదితరుల పాత్ర ఉన్నది. గ్రామంలో నిరుపేదలకు భూమిలేని పేదలకు, భూమి ఇయ్యాలని పోరాటం చేస్తూ అదే విధంగా మోటకొండూరులో రెడ్డి గంటి శేషయ్య, రేగు సిద్దయ్యతో ఉండుకుంటూ మాలుగడ్డ భూమిని పంచడంలో ముఖ్యపాత్ర పోషించిండు. మల్లయ్య ఆశయాలను ముందుకు తీసుకెళుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోల శీను, బీరకాయల మల్లేష్, మంచాల రాధమ్మ, ఏ ఐ వై ఎఫ్ నాయకులు సునీల్, గాదగాని మల్లేష్, నల్ల ప్రదీప్ రెడ్డి, మారబోయిన దేవరాజు, పేర బోయిన రవి,మారమైన జాంగిర్, నల్ల యుద్ధ రెడ్డి, బిసా పాండు, గాదగాని కరుణాకర్, ఏఐఎస్ఎఫ్ గాధగాని మణికంఠ, మంచాల సుదర్శన్,మంచాల సుగుణ, దూసెట్టి అండాలు, బండి అనసూయ,చంద్రమ్మ, జీవికల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య జయంతి సందర్భంగ బీబీనగర్ మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో అఖిలభారత ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు దేవరాయ మల్లయ్య. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,మాజీ ఎంపిటిసిలు పంజాల వెంకటేష్ గౌడ్,గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, పంజాల వెంకటేష్ గౌడ్, పిట్టల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ నుంచి శ్రీకాంత్, ఎరుకల సంఘం నాయకులు దేవరాయ బాలరాజ్, అంగడి లక్ష్మణ్,కూతాడి సారయ్య, కవాడి లక్ష్మయ్య, దేవరాయ రవీందర్, దేవరాయ నరసింహ, కవాడి నాగరాజు, కవాడి ఉపేందర్, మానుపాటి బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి తులసికి గిడుగు జాతీయ పురస్కారం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), ఆగస్టు31:** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కవులు, కళా సాహిత్య రంగాల్లో విశేష సేవలు అందించినవారికి గిడుగు జాతీయ పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి యువ కవయిత్రి కీర్తి తులసి ఎంపికయ్యారు.ఆమె చిన్నతనం నుంచే కవిత్వం రాస్తూ, సాహితీ లోకానికి తనదైన సేవలు అందిస్తున్నారు.ఆమె ప్రతిభను గుర్తించిన గిడుగు రామమూర్తి ఫౌండేషన్ చైర్మన్ బిక్కి కృష్ణ, రవీంద్రభారతి వేదికపై ఈ పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజే జనార్దన్ హాజరయ్యారు.పురస్కారం అందుకున్న కీర్తి తులసి విద్యార్హతలు డిఎస్సి,బిజెడ్సి,ఎం.ఏ. (తెలుగు), బిఈడి, ఎంఈడి. కాగా, ఆమె ప్రస్తుతం తెలుగులో పిహెచ్డి పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని మంచి కవితలు రాస్తానని తెలిపారు. ఆమెకు ఈ పురస్కారం లభించడంపై సాహితీ అభిమానులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**● రెండువేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలు**



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 31:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నరసింహుల పేట మండల కేంద్రంలో మెయిన్ చౌరస్తా లో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో సుమారు 2 వేల మందికి మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అనంతరం రెండు క్వింటాళ్ల బియ్యం దాతల సహకారంతో మరియు కూరగాయల దాత చౌడవరపు శ్రీనివాస్ నాగలక్ష్మి దంపతులు టెంటు దాత వీరేష్ దంపతులుఅన్నదాన కార్యక్రమానికి దాతలుగా ఇచ్చారు భక్తి శ్రద్ధలతో గణనాథునికి పూజలు చేసిన అనంతరం ఈ మహా అన్నదాన కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం అధ్యక్షులు కల్లెడ మధు మాట్లాడుతూ అన్నదానం, అనేది రెండు పదాలతో రూపొందించబడింది,'అన్నం' అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం. అన్నదానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు.ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం. బట్టలు, ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదు.అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు. అని అన్నారు ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర భక్త బృందం ప్రధాన కార్యదర్శి చౌడవరపు విక్రమ్. మంచాల వేణు. కే జగదీశ్వర్. కే రమేష్. బత్తుల రమేష్. ఏరా నాగి రమేష్. దసురు నాయక్. వేముల విజయ్.మల్లికార్జున్. కల్లెడ అభినయ్. కే కిరణ్. శీను. సిహెచ్ శ్రీనివాస్. మహిళలు సిహెచ్ నాగ లక్ష్మి. లలిత. అను సూర్య. అనూష శివరంజని సోమేశ్వరి జ్యోతి రాగిణి రజిత. కవిత తోపాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆలేరు ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు హాకీ క్రీడా టోర్నమెంట్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** ఖే లో ఇండియా వారి ఆదేశాల మేరకు మన దేశ హాకీ క్రీడా ఛాంపియన్ స్వర్గీయ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా ప్రభత్వం నిర్వహిస్తున్న మూడు రోజుల క్రీడోత్సవాల్లో భాగంగా జాతీయ క్రీడల ఖే లో ఇండియా హాకీ సెంటర్ ఆలేరు ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు హాకీ క్రీడా టోర్నమెంట్ కోచ్ రావుల మురళి ఆధ్వర్యంలో కాంపిటీషన్ నిర్వహించడం జరిగినది.ఇట్టి క్రీడలో క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, మరియు తృతీయ బహుమతులు సాధించిన క్రీడాకారులను ప్రశంసించారు.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు రామకృష్ణ ఎల్ ఎఫ్ ఫైర్ స్టేషన్ ఆలేర్ ముదిగొండ శ్రీకాంత్,పొరల సతీష్,కుళ్ళ శ్రీకాంత్, ముదిగొండ ప్రదీప్, డిఓపి శ్రీనివాస్ పాల్గొని కే లో ఇండియా క్రీడాకారులను ఎంతగానో ప్రశంసించారు. ఇంకా మెలికలు ఎన్నో క్రీడాకారులకు ఉపదేశించారు మరియు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

# టంగుటూరు కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్, జివికపల్లి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు.ఈ సమావేశంలో టంగుటూరు గ్రామ శాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా నిడిగొండ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా నిడిగొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మర్రిపల్లి దేవేందర్, కోశాధికారిగా ఆవునూరి సాయినాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం,మన సంప్రదాయాలకు నిలయంగా ఉండాలి.ఐక్యతతో ఉన్నపుడు అభివృద్ధి సాధ్యమే. యువతలో నేతృత్వ లక్షణాలను ప్రోత్సహించి,మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ సందర్భంగా మన కుల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంఘం గ్రామ అభివృద్ధికి, కుల ఐక్యతకు, యువత భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. కొరుటూరు సత్యనారాయణ, కందికొండ సాగర్, గంగదారి సత్తయ్య, గంగదారి మహేందర్, గంగదారి పరమేశ్వర్,సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్, గంగదారి శ్రావణ్ కుమార్, కందికొండ మొగులయ్య, ఆవునూరి వెంకటయ్య, కొన్నే పురుషోత్తం, కొన్నే గోవిందం, నిడిగొండ వేణు, ఆవునూరి శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, నిడిగొండ చిరంజీవి, మర్రిపల్లి ప్రవీణ్, కందికొండ వెంకటయ్యపాల్గొన్నారు.



# డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షుడు సమ్మయ్య ఎన్నిక





**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 31:** తెలంగాణ వడ్డెర సంఘం మరియు చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాద్ లో జరిగినటువంటి సమావేశంలో ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు హాజరై డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివరాత్రి సమ్మయ్య ఎన్నిక చేసినట్లు ఆ సంఘం నాయకులు ఒక ప్రకటనలు తెలిపారు వడ్డెర కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి అందులో ఎన్నుకోవడం జరిగింది డోర్నకల్ నూతన అధ్యక్షులకు సమయకుమండల వడ్డెర సంఘం నాయకులు ఆ గ్రామ ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారునాకు పదవి ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు నా యొక్క అభినందనలు తెలుపుతూ నూతనంగా మాకు పదవి ఇచ్చిన సందర్భంగా వడ్డెర సంఘానికి న్యాయం చేస్తానని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** మహిళలను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం గాంధీభవన్లో జరిగే నిరసన కార్యక్రమానికి బయలుదేరక ముందే ఉదయం 5 గంటలకు ఇంటికి వచ్చి మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మహిళలు మండిపడ్డారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ దొంగ ఓట్లు తయారు చేశారని ఆరోపిస్తే, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దానిని వక్రీకరించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. భారత రాజ్యాంగంలో నిరసన తెలిపే హక్కు మహిళలకు లేదా అని మహిళా మణులు ప్రశ్నించారు . అరెస్ట్ అయిన వారిలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మహిళా నాయకురాలు వనజా రెడ్డి,మండల అధ్యక్షురాలు దూడల అనిత, పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, విద్యా జ్యోతి, తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరు పాత పట్టణంలో గణపతి మండపం వద్ద గణపతి హెూమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణంలో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున ఉదయం శ్రీ గణపతి హెూమం నిర్వహించబడింది.గణపతి మహిమను స్మరించుకుంటూ, శాంతి, సౌభాగ్య ప్రాప్తి కోసం జరిగిన ఈ పవిత్ర హెూమంలో కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

# బాధిత కుటుంబాలకు చేయూత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవల ప్రమాదవుశాత్తు వాగులో పడి మృతిచెందిన యస్.కె.జహంగీర్ కుటుంబ సభ్యులకు రూ.20వేలు – అలాగే తాజ్ పూర్ గ్రామానికి చెందిన దేవునూరి బాలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి వారికి భువనగిరి తాజామాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ డ్డి పంపించిన రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ తాజ్పూర్ గ్రామశాఖ అధ్యక్షులు డా? ర్యాకల శ్రీనివాస్.గ్రామా తాజామాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్,సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్,ఓరుగంటి వేణు గౌడ్ మరియు గ్రామ వార్డు మాజీ సభ్యులు,పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముస్లీం మైనారిటీ నాయకులు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఎంపిటిసి, జడ్పీటీసీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**ఎంపీటీసీ జడ్పీటీసీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదలసెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని ఆదేశిస్తూ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ. 6న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు ప్రచురిం చాలి. సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు అభ్యంతరాలు, వినతుల స్వీకరించాలి. 8న జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి. 9న అభ్యంతరాలు,వినతులు పరిష్కరించాలి. 10న తుది ఓటర్ల,తుది పోలింగ్ కేంద్రాల జాబితాలు ముద్రించాలి.

## పోచమ్మ దేవాలయంలోని గణపతి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని పోచమ్మ వాడ పోచమ్మ దేవాలయంలో గణపతి నవరాత్రి మహోత్సవ సందర్భంగా ఆదివారం రోజు గణపతి హెూమం గణపతి పూజ తదనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఆలేరు మాజీ జడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, డాక్టర్ తిరునగారి శ్రీనివాస్,దేవి ఉపాసకులు అంజయ్య స్వామి, ప్రముఖ రచయిత కవి భైరవ-పాక స్వామి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ బండి రాజుల శంకర్, సబ్బని సుభాష్, బోట్ల విశ్వేశ్వర్, బండ శ్రీనివాస్, పాసికంటి శ్రీనివాస్, దయ్యాల సిద్ధులు, సబ్బని లక్ష్మీనారాయణ, భగత్ సింగ్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఎదురు ఎదురుగా డీ ఇద్దరికి తీవ్ర గాయాలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలో ఆదివారం రోజు రెండు బైకులు ఎదురు ఎదురుగా డీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలు కె శ్రీను42 సం,,లు బొల్లేపల్లి గ్రామం జంపల్లి వైపు నుండి బైకుపై తమ గ్రామం బయలుదేరాడు మహమ్మద్ గౌస్ 23 సం,,లు చౌటుప్పల్ నుండి భువనగిరికి బైకుపై బయలు దేరాడు. భువనగిరి మండలం సిరివేణికుంట స్టేజి వద్ద ఇద్దరు ఎదురు ఎదురుగా డీ కొని తీవ్ర గాయాలు అయ్యాయి. వీరి ఇద్దరిని చికిత్స నిమిత్తం 108 వలిగొండ అంబులెన్స్ లో ప్రథమ చికిత్స చేసి భువనగిరి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది ఈఎంటీ స్వరూప,పైలట్ వెంకటేశ్వర్లు తెలిపారు .

## మోత్కూర్ వర్తక సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శివకుమార్ కొల్లోజు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొల్లోజు శివకుమార్ ను మోత్కుర్ వర్తక సంఘం ఉపాధ్యక్షులుగా వర్తక సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన వర్తక సంఘం సభ్యులకు శివకుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ మోత్కూర్ వర్తక సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి సత్యనారాయణ, పిఆర్ఓ గుర్రం మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు అల్లోడి సోమేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందించిన కోనూరు సాయికుమార్ గౌడ్

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31:**రామన్నపేట మండలం బోగారం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ గ్రామంలో యువజన సంఘాలు నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు వినాయకమండపాలకు పలు రకాల చేతనిచ్చి అండగా నిలిచారు బజరంగ్ యూత్ విగ్రహం దాత. రాఘవేంద్ర యూత్ డీజే బాక్సులు అంబేద్కర్ యూత్ డీజే బాక్సులు మహాత్మ యూత్ డెకరేషన్ దాత గల్లి సవారి 10,000 దాత హనుమాన్ యూత్ డెకరేషన్ దాత మురళీకృష్ణ యూత్ విగ్రహం దాత...సిరి సిద్ధి వినాయక 10,000 చందాఅందజేశారు.





## వోట్ చోర్ గద్దిచోడ్ దేశంలో 65 లక్షల ఓట్లు చోరీ నీలం పద్మ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**తెలంగాణ మహిళా కాంగ్రెస్ వోటు చోర్ గద్ది చోడ్ అనే నేపథ్యంలో నిర్వహించబోయే ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మను మరియు వారి క్యాడర్ను వెళ్లకుండా అడ్డుకొని అరెస్టు చేసి ఆలేరు పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లడం జరిగింది.దేశంలో 65 లక్షల ఓట్లు చోరీ చేసి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి.మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు పిలుపు మేరకు, రాహుల్ గాంధీ పోరాటానికి సంఘీభావంగా నిరసన కార్యక్రమలో పాల్గొనడానికి వెళ్తుంటే పోలీసు వారు అరెస్టు చేసి ఆలేరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎక్కడికక్కడ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినారని దీనిని జిల్లా అధ్యక్షురాలుగా ఖండిస్తున్నానని నీలం పద్మ అన్నారు.రాహుల్ గాంధీ బీహార్ లోని దర్భంగాలో జరిగిన ఓటర్ అధికారి యాత్ర సందర్భంగా కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆయన తల్లి దివంగత హీరా బెన్ మోదిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వచ్చాయి ఇవి అవాస్తవాలు వాటిని ఖండిస్తున్నాను. బీహార్ ఎన్నికలలో రాజకీయ ఉద్రిక్తతలను బిజెపి ప్రభుత్వం పెంచుతుందని. కాంగ్రెస్ దీన్ని రాజ్యాంగ రక్షణ మరియు ఓటర్ల హక్కుల కోసం తమ పోరాటంలో భాగంగా చూస్తుందని అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నీచమైన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నంలో బిజెపి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ,మండల అధ్యక్షురాలు గాదపాక దీప, పట్టణ అధ్యక్షురాలు పాము అనిత ,జిల్లా కార్యదర్శి పరంజ్యోతి, దూడల అనిత, పి జ్యోతి, భానుమతి మొదలగువారు పాల్గొన్నారు. బిహార్ ఎన్నికలలో రాజకీయ ఉద్రిక్తతలను బిజెపి ప్రభుత్వం పెంచుతుందని. కాంగ్రెస్ దీన్ని రాజ్యాంగ రక్షణ మరియు ఓటర్ల హక్కుల కోసం తమ పోరాటంలో భాగంగా చూస్తుందని అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నీచమైన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నంలో బిజెపి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ,మండల అధ్యక్షురాలు గాదపాక దీప,పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, జిల్లా కార్యదర్శి పరంజ్యోతి, దూడల అనిత, పి జ్యోతి,భానుమతి, మొదలగువారు పాల్గొన్నారు.

## శ్రీశివ సాయి మాల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఒకటవ వార్డులో ఉన్న శ్రీశివ సాయి మాల సంఘంకు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఒకటవ వార్డు శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద సంఘం సభ్యులు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా మద్దెల తిరుపతిని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా దొనకొండ కృష్ణ, గౌరవ అధ్యక్షులుగా మేకల ఉప్పలయ్య, దొనకొండ స్వామి, బొడ్డు బాలమణి,బండారి ఎల్లుబాయి, ఉపాధ్యక్షులుగా మల్యాల సురేష్, కోశాధికారిగా బోగం రమేష్, ఉప కోశాధికారిగా బల్లిక రాజు, కార్యవర్గ సభ్యులుగా కొప్పు ఉమేష్,మద్దెల రమేష్,బొడ్డు రమేష్,బొడ్డు శ్రీనివాస్,బొడ్డు ఆంజనేయులు,గొర్ల తరుణ్,నీలం మధు,మేకల శ్రీనివాస్,దొనకొండ సాయికిరణ్,శికిలం మల్లేష్, తుమ్మ చందు,మేకల శ్రీనివాస్ , పరుష సాగర్ లను ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ఆధ్వర్యంలో మాజీ కమిటి గౌరవ అధ్యక్షులు ఉప్పలయ్యను,మాజీ అధ్యక్షులు ఉమేష్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జనగాం జిల్లా డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన కొమురయ్యకు సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**జనగాం జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన కొమరయ్యకు సన్మానం. ఆత్మకూరు(ఎం)మండల తాసిల్దారుగా 2013 నుంచి 16 వరకు విధులు నిర్వహించి మంచి అధికారిగా గుర్తింపు పొందిన దేవరాయ కొమరయ్య పదోన్నతిపై జనగామ జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించారు. ఆదివారం హైదరాబాదులోని విజయ ఫంక్షన్ హాల్లో పదవి విరమణ సన్మాన ఆత్మీయ సభ జరిగింది, ఉద్యోగ విరమణ పొందిన కొమరయ్యను, ఆలేరు మండలం తహసీల్దార్ వి ఆంజనేయులు,అర్వపల్లి మండలం డిప్యూటీ తాసిల్దార్ చిప్పలపల్లి యాదగిరి,సీనియర్ జర్నలిస్టులు రేగోటి పాండురంగం, ఎలిమినేటి నగేష్,ఆత్మకూరు(ఎం) తహసీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ వనం రమేష్ లు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## సాయిగూడెంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత

**● బయ్యా జ్ఞానేందర్ సౌజన్యంతో ఆర్థిక సహాయం అందచేత**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహాయంతో ఇటీవల మరణించిన ముత్యం బుచ్చమ్మ మరియు ముద్దెపాక నరేష్ ల కుటుంబాలను పరామర్శించి వారికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైల సాయిమల్లయ్య, ముద్దేపాక నర్సయ్య, ఉదరి ఆంజనేయులు, చింతకింది శ్రీను, మైల శ్రీశైలం, భీమగాని ప్రభు, నల్లమాసా కృష్ణ, భీమగాని వెంకటేష్, దంతురి వెంకటేష్, గడిపే యాదగిరి, గ్యార సంపత్, వారిమడ్ల లక్ష్మిన్,ఎండీ మాకబ్, గోవిందు, మల్లేష్, గంగాధరి పరమేష్, కుండే కుమార్, గ్యార సురేష్, ఆలేటి రమేష్,ఆలేటి సాగర్,బొడ్డు శివ, భీమగాని సాయిరాం, సంగి అనిల్, ముందేపాక వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ నాయకుల ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి నర్సింహ తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నర్సింహ కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్యూఐ నాయకులు వాట్సాప్ గ్రూపుల ద్వారా సేకరించిన విరాళాల రూపంలో మొత్తం రూ. 40,000/- నర్సింహ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,బిసి సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి యాస మురళిదర్ రెడ్డి, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పైల్ల దామోదర్ రెడ్డి, నాయకులు జన్నాయికోడె యుగంధర్, రంగ స్వామి, ఉగ్గె నరేష్, ఎలగందుల సైదులు, ఆలేటి నరసింహ, మొలుగురి కరుణాకర్, యాస కిరణ్, రాచమల్ల కృష్ణ, బూడిద శేఖర్,పెద్దిటి అంజిరెడ్డి, తవిటి రాజు, వెలమకన్నె సత్యనారాయణ, దిగోజు నర్సింహ చారి, మొలుగు ఉపేందర్, పేరబోయిన మధు, రాచమల్ల ప్రసాద్, చేపూరు సోమేశ్వర్ సాయి, ఎలిమినేటి రాజు, ఎలిమినేటి అభినయ్, కందడి మధు రెడ్డి, ఎలిమినేటి పుల్లయ్య, ఎలిమినేటి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన వెంకటేష్ గుప్తాను సన్మానించిన లారీ అసోసియేషన్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఆదివారం రోజున లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంలో అన్నదాత పల్లెర్ల కళ్యాణి వెంకటేష్ గుప్తా ధాన్యం వ్యాపారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. దానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటేష్ గుప్తాను లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి వలి, ఉపాధ్యక్షులు అలేటి అజయ్, గౌరవ అధ్యక్షులు పత్తి వెంకటేష్, లారీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, క్యాషియర్ ఎండి హర్షద్, సెక్రెటరీ సయ్యద్ ఆసిఫ్, లారీ సెషన్ కమిటీ సభ్యులు రాములు, గోపగాని రాఘవేందర్, పడుకో పార్టీ ఉదయ్ కుమార్, కోకల రాములు, కేసగాళ్ల స్వామి, ఆకుల బాల నరసింహ, సుధా గాని ఎల్లేష్ గౌడ్,వట్నాల, నరేందర్,ఎండి జమాల్, బొడ రమేష్, స్లీపర్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీతానగర్లో జెండా ఆవిష్కరణ చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో 8వ వార్డు సీతానగర్లో జెండా ఆవిష్కరణ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ మాట్లాడుతూ ఆలిండియా సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ఆదేశం మేరకు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో ఈ కార్యక్రమం సందర్భంగా స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన చరిత్ర ఉన్నది. దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ దేశ సమగ్రత కాపాడడానికి ప్రాణాలు అర్పించినారు. కావున మన రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడానికి దేశంలో ఉన్న సేవాదళ్ దళం కలిసికట్టుగా పనిచేయాలని మరియు ఓటు చోరీకి బీహార్లో స్పందన చూసి బిజెపి వాళ్లు దాడి చేయడం అమానుషం.కావున మన మందరం కలిసికట్టుగా ఎదుర్కొనేందుకు రోజు ముందు ఉండాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన 500 గ్యాస్ ఉచిత బస్ ఇందిరమ్మ ఇల్లు రైతుల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పది లక్షల ఆరోగ్య భీమా ఆరోగ్య అనేక సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలీ స్థానిక సంస్థల ఎన్నికలల్లో గెలుపు కొరకు కార్యకర్తలు సన్నద్ధం కావాలి. రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షుల ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు వారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల చివరి ఆదివారం జెండా ఆవిష్కరణ చేయడం ఆనవాయితీగా జరుగుతుంది. అందులో భాగంగా బోనగిరి పట్టణంలో సీతానగర్లో కార్యక్రమం జరిగింది. అలాగే బీసీలకు 42% రాష్ట్రప్రభుత్వం క్యాబినెట్లో ఆమోద పొందడం శుభసూచకం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం శుభసూచకం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ముందుండాలని తెలియజేస్తున్నాం. గ్రామ గ్రామాన ఇంటింటికి తెలియజేయుటలో ప్రతి సేవాదళ్ కాంగ్రెస్ కార్యకర్త ముందుండి పనిచేయాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్,టౌన్ సేవాదల్ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్, మండల్ బ్లాక్ సేవల అధ్యక్షులు బత్తిని జితేందర్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టౌన్ కవిత, ఉడుత రమేష్, గోప శివ, చేపూరి అమరేందర్, సిరిగంప ప్రశాంత్, కానుగుంట్ల శశి, సాయి కార్తీక్, వేషాల ఉమాకాంత్ ,కానుగంటి ప్రేమ్ కుమార్, నల్ల రవి, రాజశేఖర్, రాజేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31:**రామన్నపేట జంగాల కాలనీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణేష్ పూజ, లడ్డు పాట అనంతరం ఘనంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ సభ్యులు భాష,మహేష్ విజయ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న బీర్ల అయిలన్న

**వారి ప్రయత్నాలకు ధన్యవాదాలు తెలుపుతున్న నియోజకవర్గ ప్రజలు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు మొదటి స్థానంలోకి తీసుకుని వచ్చి ఆలేరు నియోజకవర్గ ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.మార్నింగ్ వాక్ కార్యక్రమాలతో నియోజకవర్గంలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులతో మాట్లాడుతూ.. త్వరగా నిర్మాణం చేసుకునేలా వారికి అవగాహన కలిపిస్తూ స్వతహాగా ప్రభుత్వం ఇచ్చే రూపాయలకు వెనబడిన వారికి ఫౌండేషన్ తరపున కొంత సహాయంగా సిమెంటు బస్తాలను అందిస్తూ ఇండ్ల నిర్మాణాలు చేసుకున్న గ్రామాల్లోని మొదటి నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు పట్టుబట్టలు గొర్రె పొట్టేలు అందచేస్తు గృహ ప్రవేశాలు చేయిస్తూ అగ్రగామిగా ఆలేరు నియోజకవర్గాన్ని నిలిచేలా చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.ప్రజాప్రతినిధిని కాదు ప్రజాసేవకుడిని అని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రజాసేవకులు బీర్ల ఐలన్న అంటూ వారి శ్రమకు ధన్యవాదాలు తెలుపుతున్న ఆలేరు నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులు మరియు నియోజకవర్గ ప్రజలు.

# పదవీ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమే

**● మహబూబాబాద్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు.**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 31:** పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని మహబూబాబాద్ సబ్ జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నాడు. ఆదివారం సబ్ జైల్లో విధులు నిర్వర్తిస్తున్న అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ అడిగొప్పుల సదానిరంజన్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ జైలర్ పట్టేం భిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ వృత్తిని గౌరవిస్తూ క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన సమాజంలో మనల్ని ఉన్నతస్థాయిలో నిలబెడుతుందని అన్నాడు.గత మూడున్నర దశాబ్దాలుగా జైలుకు ఎనలేని సేవలందించిన ఘనత సదానిరంజన్ దని ప్రశంసించాడు.వృత్తిపట్ల అంకితభావం, సేవానిరతితో వారు నిర్వర్తించిన విధులు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడాడు. వారి శేషజీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించాడు.అనంతరం జైలు సిబ్బంది పదవీ విరమణ చేస్తున్న సదానిరంజన్ కు బొకే, శాలువా,జ్ఞాపికలతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఇంకా ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరమ్ సభ్యులు శంతన్ రామరాజు,హెడ్ వార్డర్ సుబ్రహ్మణ్యం, కుమారస్వామి,విజయ్ కుమార్,వెంకన్నసిద్ధు, చీర వెంకన్న, నాగరాజు, వీరన్న, మురళి, పోషిని జనార్దన్, పాషా, పుప్పాల రాజు, కుమారస్వామి, స్వరూప, మెరుగు శ్రీనివాస్,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**● ముఖ్య అతిథిగా హాజరైన ముదిరాజ్ రాష్ట్ర నాయకులు అందే బాబయ్య**



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, ఆగస్టు 31:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామంలో, గ్రామ ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం, ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు అందే బాబన్న,తాలూకా గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య, అంచ రాములు, అందే ఫైలయ్య ముదిరాజు, షాద్ నగర్ తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగిన రోజే మన హక్కులను మనం సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు రాబిన్ వుడ్ పండుగల సాయన్నని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని బడుగు బలహీన వర్గాలకు ఒక ఆపద్బాంధవుడిగా పండుగ సాయన్న కు జెండా ఆవిష్కరణ సందర్భంగా పూలమాలతో మరియు పుష్పాలతో ఆ మహనీయుని స్మరించుకుంటూ నమస్కరించారు.యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్ నాయకులు, పిట్టల అంజయ్య లీగల్ అడ్వైజర్ కానుగు అంతయ్య ముదిరాజ్, కూతల వేణుగోపాల్ ముదిరాజ్, జిల్లా నాయకులు గుంటి శంకర్ ముదిరాజ్, పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, బుడ్డ నరసింహులు మదలాపూర్ సతీష్, మధు , కొందుర్గు మండలం ఈసారి సత్యనారాయణ,కుడుముల బాలరాజ్, గ్రామ ముదిరాజ్ నాయకులు రాయికల్ సంద నర్సింలు, సంద శ్రీనివాస్ ముదిరాజ్, గ్రామస్తులు తాలూకా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో మహనీయులను మహాత్మ గాంధీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నమస్కరించారు. ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ మత్స్య శాఖ అధ్యక్షులు శంకర్ రావు, ముదిరాజ్ సంద రాములు, గ్రామ అధ్యక్షులు సంద నర్సింహులు ముదిరాజ్, సత్యనారాయణ, వెంకటేష్ సురేష్ రామచంద్రయ్య, శంకరయ్య, రాజు, అంజయ్య, మల్లేష్, మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా ఎగరాలని ముదిరాజులు చైతన్యవంతులు కావాలని విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో రాణించాలని అన్నారు.


# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31:** రామన్నపేట మండలం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక అయినది నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గంగుల రామ్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోదాసు అంజయ్యను రామన్నపేట మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలన్ని ముదిరాజ్లకే అధికంగా సీట్లు కేటాయించాలి

**● ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్..**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 31:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయ పార్టీలు ముదిరాజ్లకే అధిక సీట్లు కేటాయించాలని, ముదిరాజ్లు ఐకమత్యంగా ఉండి గెలిపించుకోవాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో అయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను అములు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ 42 శాతం రిజర్వేషన్ లలో ముదిరాజ్ ల వాటా జనాభాకు అనుగుణంగా ఇవ్వాలని కోరారు. జీఓ నెంబర్ 15 ప్రకారం ముదిరాజ్ లను బీసీ( డి ) నుంచి బీసీ( ఏ) లోకి మార్చాలని, ముదిరాజ్ కో..ఆపరేటివ్ సొసైటీస్ కారోరేషన్ కు రూ. 500 కోట్ల నిధులు కీటాయించాలన్నారు. గత బీఆర్ఎస్ హాయాంలో మత్స్యకారులకు వేయి కోట్ల రూపాయలతో 62 వేల మందికి ద్విచక్ర వాహనాలు, 4 వేల మందికి బొలెరో, డీ.సీఎం వాహనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రూ.122 కోట్ల రూపాయలతో ఉచిత చేప పిల్లల పంపిణి చేపట్టి, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు పంపిణి కాకుండా మత్స్యశాఖ సొసైటీ సభ్యుల బ్యాంకు ఖాతాలోకి నగదు బదలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీ.ఓ నెంబర్ 268 ద్వారా పంచాయతీ చెరువులను మత్స్య శాఖకు బదలాయింపు చేయాలన్నారు. తెలంగాణ మత్స్యశాఖ ఫెడరేషన్ కు ఎన్నికలు నిర్వహించాలన్నారు.రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెబోయిన అశోక్,జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్, సంఘం నాయకులు కొత్తూరు రమేశ్, గుండెల రాజు, ఎడెల్లి యాకయ్య, అలువాల సోమయ్య, ధనంజయ్య, శీలం సత్యనారాయణ, పిచ్చయ్య,సింగని అశోక్, గోల్కొండ వీరన్న,రాం భద్రం, నాగేశ్వర్,బెల్లెట్ వెంకన్న, గుండా వెంకన్న,పంజా వెంకన్న,సైదులు తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31 :** బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ నిన్న బీహార్ లో జరిగినటువంటి రాహుల్ గాంధీ యాత్రలో ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద అలాగే వారి అమ్మగారి మీద రాహుల్ గాంధీ చేసినటువంటి వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పడం జరిగింది ఈ దేశ ప్రధాని మీద ప్రతిపక్ష నాయకుడు అనాలోచితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు ఈ దేశ ప్రధానిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం అంటే ఈ దేశాన్ని అవమానించినట్టే ఈ దేశ ప్రజానీకాన్ని అవమానించినట్టే భారతదేశాన్ని ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా మారుస్తూ భారతదేశాన్ని కీర్తి ప్రతిష్టలని ప్రపంచ నలుమూలల వ్యాపించ చేస్తున్నటువంటి మన ప్రధాని గారిని ఈ విధంగా అవమానించడం సిగ్గుచేటు చర్యగా భావిస్తున్నాం రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ డిమాండ్ చేస్తుంది అని చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్ దావులూరి వెంకటేశం బీజేవైఎం జిల్లా నాయకులు అక్కినపల్లి సైదులు మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ సైదులు మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ బట్టే రమేష్ మండల కార్యదర్శి రేపాక లింగస్వామి బిజెపి నాయకులు పండ్ల రమేష్ పెండెం శీను చిన్న పాక స్వామి బాత్క సైదులు వీరమల్ల గణేష్ వీరమల్ల వీరేష్ వీరమల్ల నరసింహ సుధీర్ సుర్వి శేఖర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యల వలయంలో కొందుర్గు గురుకుల పాఠశాల..

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**




**తొలి అక్షరం/కొందుర్గు, ఆగస్టు 31:** షాద్ నగర్ నియోజవర్గంలోని కొందుర్గు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నేలపై కూర్చుని విద్యను అభ్యసిస్తా ఉన్నారు కనీసం విద్యార్థులకు బెంచీలు లేవు అలాగే టీచర్లకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేనటువంటి పరిస్థితి అంతేకాకుండా అక్కడ ఏదైతే బిల్డింగ్ ఉందో ఆట స్థలం లేదు అక్కడున్నటువంటి బిల్డింగ్ పక్కనే గ్యాస్ గోదాము ఉన్నది దాని వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు..అలాగే ఈ గురుకుల పాఠశాల ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తా ఉన్న ఇప్పటికి విద్యార్థులు నేలపై కూర్చోనే విద్యను అభ్యసిస్తా ఉన్నారు అలాగే విద్యార్థులు పడుకోవడానికి బెడ్స్ కూడా లేవు ఏదైతే వారు ఇంట్లో నుంచి సపలు తెచ్చుకొని వాటి మీద పడుకున్నటువంటి పరిస్థితి మనం కొందుర్గు గురుకుల పాఠశాలలో చూడవచ్చు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడున్నటువంటి గురుకుల హాస్టల్ ను సందర్శించి విద్యార్థులకు ఉన్నటువంటి ఇబ్బందులు తెలుసుకొని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఎస్ఎఫ్ఐ గా మేము ఆశిస్తూ ఉన్నాం. అలాగే అక్కడి నుంచి ఆ బిల్డింగును షిఫ్ట్ చేస్తామని అంటూ ఉన్నారు కానీ అలా చేయడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని కాబట్టి అక్కడ ఉన్నటువంటి ఆ గ్యాస్ గోదామును మరియు విద్యార్థులకు సరిపడా బెంచీలు మరియు వాళ్ళ పడుకోవడానికి బిట్స్ అరేంజ్ చేసి అక్కడే పాఠశాల నడిపించాలని అటు నుంచి ఇక్కడికి మారవ వద్దని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనిపక్షంలో ఒకవేళ ఆ స్కూల్ అక్కడ్నుంచి వేరే ప్రదేశానికి మారిస్తే కచ్చితంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి విద్యార్థులతో కలిసి పోరాటాలు చేయడానికి ఎస్ఎఫ్ఐ నాయకులు ఎప్పుడు ముందుంటారు అని హెచ్చరిస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొందుర్గు మండల కార్యదర్శి ప్రవీణ్ మరియు షాద్నగర్ టౌన్ అధ్యక్షులు ఆదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

**● జై శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళా శాసనం....**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 31:** వికాస తరంగిణి మానుకోట శాఖ ఓం నారాయణ ఆధ్వర్యంలో యశోద గార్డెన్లో విస్తృతస్థాయి సమావేశం జరిగింది.వికాస తరంగిణి కార్యక్రమములు "మాధవ సేవగా సర్వపాణి సేవ","ఆరోగ్య వికాస్" మహిళలకు ఆరోగ్యము గురించి అవగాహన సదస్సు జరిగింది.భరతనాట్యం,క్విజ్,పాటలు, ఆటలు కొన్ని సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.తదియారాదన (అన్న ప్రసాదాలు స్వీకరించడం) తదనంతరం మళ్లీ ఆటలు , పాటలు లాంటివి కొన్ని కార్యక్రమాలు జరిగాయి. వాటికి బహుమతి ప్రధానం కూడా జరిగింది. డాక్టర్ వసుమతి రెడ్డి, శ్రీలత, ఓబిలి శెట్టి రామకృష్ణ, చిట్టిబాబు, శ్రీనివాస్, ఉమాదేవి, సునీత, శ్యామల, ఉమా, లలిత,శ్రీనివాసు,లక్ష్మీకాంతారావు, రమ,ఉమా, ధరణి, గీత తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31:** గౌడ సంఘంలో ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించిన వారిలో కల్లూరు మల్లేష్, రేణుక అభిరామ్ తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గణేష్ మాల ధరించిన స్వాములునాగరాజు గణేష్, శివ, భక్తులు రమేష్, రాముడు,నాని వెంకటేష్, మల్లేష్, ఆధ్యా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భజన కార్యక్రమం నిర్వహించినారు

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పారిశ్రామికవేత ఎండి జాంగిర్



**తొలి అక్షరం/వలిగొండ, ఆగస్టు 31:** మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రముఖ పారిశ్రామికవేత ఎండి జాంగిర్ సారాద్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం అన్నదానం దాత జాంగిర్ మాట్లాడుతూ హిందూ ముస్లింలు మతాలకు అతీతంగా నిర్వహించే పండుగలను అందరం కలిసి శాంతియుతంగా నిర్వహించుకోవాలని వారు అన్నారు అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు మాజీ సర్పంచ్ చేగురి బిక్షపతి మాజీ ఎంపీటీసీ చేగురి గోపాల్ భారతమ్మ మాజీ ఉపసర్పంచ్ ఎండి అజ్జు ఎండి జాంగిర్ సర్దార్ సర్వాయి పాపన్న అసోసియేషన్ అధ్యక్షులు నోముల భాను ప్రకాష్ నారగోని వెంకటేష్ నారగోని మురళి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గోవిందరావుపేటలో యూరియా కోసం రైతుల రాస్తారోకో

**తొలి అక్షరం, ములుగు ఆగస్టు 31 :** ములుగు జిల్లా గోవిందరావుపేటలో యూరియా కోసం రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వారం రోజులుగా తిరుగుతున్నా ఒక్క బస్తా యూరియా దొరకడం లేదని, అధికారులు రేపుమాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని రైతులతో చర్చించి యూరియా ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.



## రేడియంట్ స్మైల్ డెంటల్ క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరం




**తొలి అక్షరం/కాజీపేట ఆగస్టు 31:** కాజీపేట మండలం టీచర్స్ కాలనీ ఫేస్2 లో రేడియంట్ స్మైల్ డెంటల్ క్లినిక్ డాక్టర్ వెన్నెల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ.. మా హాస్పిటల్ లో అత్యాధునిక టెక్నాలజీతో దంత వైద్యం అందిస్తామని మావద్ద ఇంప్లాంట్ డెంటిస్ట్రీ, డిజిటల్ ఆర్ వి జి ఎక్సరే, సెరామిక్ టూత్ బ్రేసెస్, జిర్కోనియం క్రౌన్స్ వంటి అత్యాధునిక పద్ధతిలో వైద్యం అందిస్తామని అన్నారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఉచిత దంత వైద్య పరీక్షలు చేసుకున్న వారికి మందులు ఉచితంగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

**ఘనంగా బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం గణేష్ నిమర్జనం..**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 31:** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం శ్రీనగర్ కాలనీలో ఐదు రోజులు పాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాధుని ఈరోజు నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్ నటరాజన్ గారు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గుండు అశోక్, పులిజాల నవీన్, వెంకట్, బాలు యాదవ్, ఆంజనేయులు, విజయ్, శ్రీకాంత్, రాజశేఖర్ , సంజు, రాఘవేందర్, ప్రవీణ్, తేజ, పవన్, నాని పాల్గొన్నారు.

## వినాయక పూజలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/కొత్తూరు,ఆగస్టు 31:** షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం ఇన్ముల్ నార్వ గ్రామంలో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజ మరియు అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఇన్ముల్ నార్వ మాజీ సర్పంచ్ అజయ్ నాయక్, మాజీ ఎంపిటిసి బల్వంత్ రెడ్డి, సేవ సమితి నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,శశిధర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,నాయకులు గణేష్,డీలర్ కుమార్, శివ చారి, అజయ్,మహేష్,పాల్గొన్నారు.

## షాద్ నగర్ స్వర్ణగిరి వినాయక మండపం ఆవరణలో భజన కార్యక్రమం

**కళాజ్యోతి సంస్థ వారి ఆధ్వర్యంలో ఆకట్టుకున్న భజన**

**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 31:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ స్వర్ణగిరి వినాయక మండపం వెంకటేశ్వర టాకీస్ ఆవరణలో శనివారం రాత్రి కళాజ్యోతి సంస్థ షాద్ నగర్ వారు భజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. భజన కళాకారులకి నిజంగ స్వర్ణగిరి లో భజన చేసిన అనుభూతి కలిగింది అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ కళాజ్యోతి అధ్యక్షుడు రమేశ్,సభ్యులు విశ్వకర్మ,వీరాచారి,ఆంజనేయులు, యాదవ్,శ్రీమతి ప్రణీత రమేశ్,సుమతి,సురేందర్, పవన్,సురేష్, సంత్యనారాయణ, మురళి కృష్ణ,శ్రీను మరియు వినాయక మండపం కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పెండింగ్ క్లైములన్నీ పూర్తి చేయాలి**

**భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు**




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31:** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు చేసే ఉద్యమాలను కార్మికులు సంఘటితంగా కలిసి రావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు పిలుపునిచ్చారు. స్థానిక ఎం.జి గార్డెన్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట మండల పదకొండవ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6వేల కోట్ల రూపాయలను వెంటనే వెల్ఫేర్ బోర్డు కు జమ చేయాలని, 11 రకాల సంక్షేమ ఫలాలను కార్మికులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమా లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని అన్నారు. సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి ఆరోగ్య పరీక్షల బాధ్యత చేపట్టడంతో నాస్తిరకంగా కనీసం ఎలాంటి నిబంధన వలి ముళ్ళు చేయకుండా ఇష్టారీతిగా టెస్టులు నిర్వహిస్తున్నారని దీని పేరుతో ఒక్కరికి 3300 కంపెనీకి వృధాగా పోతున్నామని దీనికోసం కేంద్ర ప్రభుత్వం 464 కోట్ల రూపాయల్ని కేటాయించిందని అన్నారు. సంక్షేమ బోర్డులో గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి పిల్లల చదువుకు స్కాలర్షిప్లు అందజేసి ఉపాధి భద్రత కల్పించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికుల పై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో గుర్తింపు కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. **రామన్నపేట ఏఎల్ఓ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న క్లైమ్లను వెంటనే పూర్తి చేయాలి: సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం** రామన్నపేట లేబర్ కార్యాలయంలో గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న క్లైమేలను వెంటనే పూర్తి చేయాలని, రెన్యువల్ కానీ వందలాది లేబర్ కార్డులను 15 రోజుల్లోగా వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని, నూతన కార్మికులకు కార్డులు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,మాజీ జిల్లా అధ్యక్షుడు రాదారపు మల్లేష్,రాష్ట్ర కమిటి సభ్యురాలు కోట సంధ్యా రాణి, గౌరవాధ్యక్షులు కందుల హనుమంతు, మండల అధ్యక్ష, కార్యదర్శులు వంగాల మారయ్య, జుంపాల రమేష్, మండల నాయకులు గాదెకృష్ణ,బొడ్డు ప్రసాద్, నూనె అంజయ్య, కక్కిరేణి రాము, గొరిగే మల్లేష్, బూడిద ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యాన్ని అందించండి

**● షాద్ నగర్‌లో లోటస్ ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 31:** పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తక్కువ ధరతో ఖరీదైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. ఆదివారం పట్టణంలో లోటస్ ప్రైవేటు ఆసుపత్రికి డాక్టర్ ప్రతాప్ కుమార్ డాక్టర్ అరవింద మాచర్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రారంభం అనంతరం పూజారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వారు గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం లభిస్తున్నప్పటికీ అది పేద ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. ప్రతి రోగానికి పరీక్షలన్నీ నమ్మకుండా కొన్ని అనుభవపూర్వకంగా వైద్యం అందించాల్సి ఉంటుందని ప్రజలకు డబ్బులు వృధా చేయకుండా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తే ఆసుపత్రులు విజయవంతంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగారం సుదర్శన్, మంగ మధు తదితరులు పాల్గొన్నారు.

## జై బోలో గణేష్ మహారాజ్‌కి జై

**శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు**

**హనుమాన్ చాలీసా పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం**

**అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**





**తొలి అక్షరం/జిల్లేడు చౌదరిగూడ, ఆగస్టు 31:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రము లోని శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు మరియు హనుమాన్ చాలీసా పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం మరియు సాంస్కృతిక కార్యక్రమం కోలాటం అఖండ భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లెడు చౌదరి గూడ మండల ప్రజలు,పుర ప్రముఖులు వివిధ భజన మండలి భక్తులు, యువజన సంఘాల సభ్యులు, వ్యాపారస్తులు,నాయకులు, వినాయక మండపాల నిర్వహకులు, యువకులు మరియు శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద మహా అన్నదానం

**తొలి అక్షరం/నర్సింహులపేటఆగస్టు31:** మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు ప్రాంగణంలో నారాయణపురం భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మహా అన్నదానానికి భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మహా అన్నదానం దాతలు మాజీ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బండి రమేష్, పొన్నం నవీన్, పొన్నం ఉపేందర్ మాట్లాడుతూ...మహా అన్నదానం ఏర్పాటు చేసి పదిమందికి ఆకలి తీర్చడంతో ఎంతో సంతృప్తి కలిగిందని అన్నారు. విగ్రహ నిర్వాహకులు పదిమంది ఆకలి తీర్చడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరగాని బిక్షం వేముల విజయ్ కుమార్, నయీమ్ పాషా, వడ్డేపల్లి మల్లికార్జున్, మహేష్, సాయికిరణ్, జంపాల శ్రీకాంత్, సారయ్య, వెంకన్న, అనిల్, కోడి నరేష్, వంగ సతీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అన్ని దానాల కన్నా గొప్ప కార్యక్రమం

**లక్ష్మీ నరసింహ గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**

**అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన ఇంజమూరి గోపాల్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 31:** షాద్ నగర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో సంపత్ అతను మిత్ర బృందం నిర్వహిస్తున్న లక్ష్మీ నరసింహ వినాయక మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఈరోజు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం గావించారు. ఈ కార్యక్రమంలో ఈరోజు వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కంటెస్టెడ్ కౌన్సిలర్ ఇంజమూరి గోపాల్ సొంతంగా అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజమూరి గోపాల్ మాట్లాడుతూ హైందవ సాంప్రదాయం ప్రకారం అన్ని దానాలలో కెల్లా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చాలా గొప్పదని పుణ్యమని, ఒక్క అన్నదానం మాత్రమే కడుపునిండా తిని ఇక చాలు అనే మాట వస్తుందని, ఒక్కపూట అన్నదానం వలన ప్రతి మనిషిలో శక్తి పెరిగి, శరీరం పునర్జీవమై తిరిగి నూతనంగా పనులు చేసుకోవడానికి శక్తి ఉత్పన్నమవుతుందని అన్నారు. ఇంజమూరి గోపాల్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం పట్ల కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, ఖాజా, షఫీ,నితిన్ ప్రణీత్, నవీన్, ప్రణవ్, సాత్విక్, స్వరాజ్, లిఖిత్ మణి కిరణ్ లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ స్థిరాస్తి వ్యాపారంలో అద్భుతాలు సృష్టించాలి..

**ప్రముఖ సినీనటి రాశి**

**శ్రీ లక్ష్మీ బాలాజీ వెంచర్‌ను ప్రారంభించిన సినీ నటి రాశి**

**శ్రీ లక్ష్మీ బాలాజీ నిర్వాహకులకు అభినందనలు..**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 31:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు అత్యంత దగ్గరలో అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో వెంచర్ల నిర్వహణ చాలా బాగుందని సినీనటి రాశి అన్నారు. పట్టణంలోని చౌడమ్మ గుట్ట సమీపంలో శ్రీ లక్ష్మీ బాలాజీ వెంచర్ ను ఆదివారం నటి రాశి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంచర్ నిర్వహణ చాలా బాగుందని, కొనుగోలు ఆదరణ పొందేలా నిర్వాహకులు సౌలభ్యాన్ని కల్పించాలని ఆమె సూచించారు. అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ లాంటి పట్టణాలలో ప్లాట్లను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి లాభాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక్కడి వారికి అందుబాటులో అన్ని సదుపాయాలతో, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ వెంచర్ ఏర్పాటు అయిందని ఆమె అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సినీనటి రాశి వస్తున్నట్లు ప్రచారం జరగడంతో చాలామంది వెంచర్ వద్దకు చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. కొనుగోలుదారులకు అందుబాటులో ఉన్న ధరల్లో ప్లాట్లు అందజేస్తున్నామని, నిబంధనలకు అనుగుణంగా ప్లాట్ల రూపకల్పన జరిగిందని ఈ సందర్భంగా వెంచర్ నిర్వాహకులు వెల్లడించారు. 46 ఎకరాల్లో 578 ప్లాట్లు ఈ వెంచర్ లో అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఒక్కో ప్లాటు 165 గజాలతో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్షిప్ నిర్వాహకులు శ్రీ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎల్కుర్తి శ్రీనివాస్, జెమ్ గ్రూప్ మార్కెటింగ్ పార్ట్నర్ పిసి రావు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ప్లాట్ లకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 9989256633 నంబర్ కు సంప్రదించగలరని నిర్వాహకులు పేర్కొన్నారు.

# మరిపెడ మండల కేంద్రంలో స్పెషల్‌గా ఆర్ఎస్ ప్లాజా వినాయకుడు

**● ఆర్ఎస్ ప్లాజా ఆధ్వర్యంలో ఘనంగా పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు 31:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల పరిసర ప్రాంత ప్రజలకు మరియు ప్రయివేట్ స్కూల్, ప్రభుత్వ స్కూల్ యాజమాన్యనికి మరియు ఆసక్తి కల వారందరికి తెలియజేయునది ఏమనగా పోలీస్ స్టేషన్ ఎదురు గల్లీలో, శాంతి థియేటర్ వెనకాల గల ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలి అని ఆర్ఎస్ ప్లాజా ముఖ్యులు రైసు సత్తిరెడ్డి అన్నారు భాగంగా గురువారం 04-09-2025 న సాయంత్రం 5:00 గంటలకు క్లాసికల్ డాన్స్ మరియు భక్తిప్రధమైన జానపద నృత్యం ప్రోగ్రాంలి నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధమ బహుమతి 3116/-,ం షీల్డ్, ద్వితీయ బహుమతి 2116/- ం షీల్డ్, తృతీయ బహుమతి 1116/- ంషీల్డ్ ఇవ్వబడుతుంది అని అన్నారు కావునా ఆసక్తి గలవారు 01-09-2025. సోమవారం రోజు నుండి 03-09-2025. బుధవారం సాయంత్రం వరకు మీ పేర్లను 9948456873 రేసు సత్తి రెడ్డి, వెంకన్న టీచర్ 9949610481 కి కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలి అని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మహాధర్నాను విజయవంతం చేయండి

**● అన్ని జిల్లాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలి**

**● పిఆర్టీయు మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు 31:** సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ పీఆర్టీ యూటీఎస్ రాష్ట్ర సంఘ పక్షాన నిర్వహిస్తున్న మహాధర్నకు మండలం నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి ఆర్ టి మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు .రమేష్ రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింప చేయాలని పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వం, ఉన్నత విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని అన్నారు.సీపీఎస్ అంతం పీఆర్టీయూటీఎస్ పంతం అనే నినాదంతో 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ,ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని రేపు చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద మహాధర్నాకు మరిపెడ మండలం నుండి ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో తరలించడానికి మరిపెడ మండల శాఖ పక్షాన బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేపు ఉదయం 6:30 గంటలకు స్థానిక మరిపెడ మండల విద్యా వనరుల కేంద్రం నుండి బస్సు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ఏ.ఐ.యఫ్.టి.ఓ సెక్రెటరీ జనరల్ సి.యల్,రోజ్ విచ్చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పిఆర్టియు బాధ్యులు దోమల లింగయ్య, రాంమోహన్,సునీల్ కుమార్,దత్త ప్రసాద్,యాకయ్య ,గండి కరుణాకర్,గుర్రం వెంకన్న, వేముల శ్రీను,వేల్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న క్యామ మల్లేశం





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎల్లపల్లి రజిత శ్రీశైలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న లిటిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

**● మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్.... గట్ల మహేందర్ రెడ్డి.**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 31:** మహబూబాబాద్ టౌన్ పరిధిలో గల వెంకటేశ్వర బజార్ ప్రాంతానికి చెందిన బోయిని రాంబాబు సన్నాఫ్ ఆనందం అనే వ్యక్తి రైల్వేలో గేట్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు.తన యొక్క విధుల్లో భాగంగా ఈ నెల 24-08-2025 ఆదివారం సాయంత్రం డ్యూటీకి వెళ్లి మరుసటి రోజు డ్యూటీ దగ్గరనుండే పిర్యాదురాలికి ఫోన్ చేసి తనకు సీఐఎస్ఎఫ్ లో క్లర్క్ ఉద్యోగం వచ్చిందని సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉందని చెప్పి విశాఖపట్నం వెళ్ళినాడు, ఆరోజు తన భర్తకు ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్విచ్ఆఫ్ వస్తుందని ఇప్పటి వరకు ఇంటికి తిరిగిరాలేదని తప్పిపోయిన వ్యక్తి యొక్క భార్య బోయిని ప్రియాంక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేంద్ర రెడ్డి తెలియపరిచినారు.

# గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్న వారిని సస్పెండ్ చేయాలి

**మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు 31:** తెలంగాణ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ స్వయం బాబురావు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ తెలిపారు. దివంగత నేత ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను 1976లో పార్లమెంట్ చట్టం ద్వారా గిరిజన జాబితాలో చేర్చాలని ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే భాష, ఒకే సంస్కృతి,ఒకే సంప్రదాయం, ఓకే జీవన విధానం,ఉన్న తెగలను ఓకే కేటగిరిలో చేర్చాలని 108/1976 పార్లమెంట్ చట్టం ద్వారా రాష్ట్రపతి గెజిట్ ద్వారా లంబాడి (బంజారా ,సుగాలి) లను గిరిజన జాబితాలో చేర్చాలని గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో కుట్రలు చేస్తున్నారని వారిని వెంటనే మానుకోవాలని విజయ్ నాయక్ తెలిపారు. రాజకీయ లబ్ధి కోరకు సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఇలాంటివి మానుకోకపోతే రాబోయే రోజుల్లో లంబాడీల ఆగ్రహానికి లోనుకాక తప్పదని హెచ్చరించారు. విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గార్లు, స్పందించాలని వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీంకోర్టు పంపిచిన నోటీసుపై రాష్ట్ర ప్రభుత్వం ( లంబాడి, బంజారా) లను సానుకూలంగా స్పందించి వివరణ ఇవ్వాలని కోరారు.

# రాహుల్ గాంధీకి పోస్టుకార్డుల ఉద్యమం

**● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 31:** బాలాజీ పేట గ్రామములో ఇరువై ఐదు మంది ఉద్యమకారులతొ పోస్ట్ కార్డు ఉద్యమము జరిగింది.ఈ ఉద్యమము గుండగాని రామనాదం మండల ప్రదానకార్యదర్శి, సమక్షంలో ఘనంగా జరిగింది.ముఖ్య అతిధిగా సోమారపు వీరస్వామి రాష్ట్ర కార్యదర్శి, బయ్యారం మండల అధ్యక్షులు అడిదల వీరబద్రం మహబుబాబాద్ జిల్లా బాద్యులు రంగశాయి పేట వాసి సురకంటి పద్మయ్యలు పాల్గొన్నారు.వీరస్వామి మాట్లాడుతూ ఈ పోస్ఠుకార్డు ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మెరకు రాహుల్ గాంధీకి ఫోస్టు కార్డు ద్వారా విన్నవించువిన్నపము ఏమనగా గతంలో మీరు ఆరు గ్యారెంటీ లల్లో మా ఉద్యమకారులకు 2023 కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో బాగంగా మెనోపెస్టోలో పెట్టి ఇచ్చిన హామీలను 250 చ.గజాల ఇంటి స్థలం భూమి మరియు 25000 వేల రూపాయల ఫెంక్షన్ అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ ఏమనగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి వెంటనే ఒక కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీచేయాలి. జార?ండ్ తరహాలో సంక్షేమ పథకాలల్లో నిదులు ఉద్యమకారులకు 20/-శాతం బస్సుపాస్ దవాఖానలల్లో ఉచిత ట్రీట్మెంట్,రాయితీలు కల్పించాలి.వెంటనే ప్రకటించాలి.ఈ కార్యక్రమంలో పిట్టల వీరన్న,గుగులోత్ భీముడు,ఎల్పుల యాలాద్రి, ఎస్. కె జాని, పాల్గొన్నారు.

# రాజిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటా..: ఈగ మల్లేశం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఆగస్టు31:** ఇటీవల మరణించిన పింగళి రాజిరెడ్డి కుటుంబానికి కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వర్ధన్నపేట మండలం, దమ్మన్నపేట గ్రామానికి చెందిన రాజిరెడ్డి ఇటీవల మరణించగా, ఆదివారం ఆయన దశ దిన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఈగ మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.కష్టకాలంలో ఎల్లప్పుడూ వారి పక్షాన ఉంటానని,అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిళ్ల సంపత్ రావు, జెన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, ప్రభాకర్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈగ మల్లేశం చేసిన ఈ సాయం పట్ల గ్రామ ప్రజలు, రాజిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈగ మల్లేశం వంటి పెద్దలు తమకు అండగా ఉండడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

# సామాజిక సేవకు సముచిత గౌరవం

**● మంగళపల్లి హుస్సేన్‌కు గౌరవ డాక్టరేట్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఆగస్టు31:** నిస్వార్థ సేవలకు గుర్తింపుగా, హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ అండ్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది.హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి నాంపల్లి తెలుగు యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇంటర్నేషనల్ అక్రిడేషన్ అమెరికా ఏషియన్ వేదిక్ కల్చరల్ రీసెర్చ్,ట్రైనింగ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, ఫిలిం యాక్టర్ ఘర్షణ శ్రీనివాస్, వందే భారత్ సేవ్ ఇండియా సినిమా డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్, స్ఫూర్తి సొసైటీ సర్వీస్ ఇండియా అడ్వైజర్ గుండూరి చేన్నారెడ్డి, కోఆర్డినేటర్ ఆకుల మంజుల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ప్రొఫెసర్ ఫిరోజ్ థామస్, డాక్టర్ లయన్ ఆకుల రమేష్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ....గత కొన్నేళ్లుగా సామాజిక అంతరాలు, వివక్షత, మహిళలు,బాలబాలికలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై తాను చేస్తున్న పోరాటానికి ఈ డాక్టరేట్ గుర్తింపుగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలు, విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసినందుకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తన సంస్థ తరపున సమాజానికి మరింత సేవ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ గౌరవం ఎంతో మందికి ఆదర్శం,ధైర్యం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఘనంగా కంచరకుంట్ల రాంరెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలో మునుగోడు శాసనసభ్యులు వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, విచ్చేసి కేక్ కట్ చేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, బొంగు జంగయ్య గౌడ్, కొయ్యడ సైదులు,గోపన్నబోయిన మహేష్ యాదవ్, పాలెం సుమన్ గౌడ్, వీరమల్ల సత్తయ్య గౌడ్, పాశం రాజేష్,వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాంబవంతుల కుల దైవం పోచమ్మ తల్లికి పూజలు

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో జాంబవంతుల కులదైవం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి. కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు పెద్దమాతరి మరియు కుల బాంధవులు,కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొని ఆ పోచమ్మ తల్లి ఆశీస్సులతో కొల్లూరు గ్రామాన్ని చల్లగా చూడాలని కోరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# గత వారం రోజుల నుండి కరెంట్ రావడం లేదు

**● అధికారులకు తెలియచేసినను పరిష్కారం లేదు ● సమస్యను పరిష్కరించాలని కమిషనరునీ కోరుతున్న 8వ వార్డు ప్రజలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రాంనగర్ 8వ వార్డులో గత వారం రోజుల నుండి స్ట్రీట్ లైట్లు రావడం లేదని మున్సిపల్ అధికారులకు తెలియచేసిన కనీసం పట్టించు కోవడం లేదు. ప్రస్తుతం గణేష్ నవరాత్రులు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే వీధి లైట్ల సమస్య పరిష్కారం చేయగలరని కోరుతున్నాము అంటున్న 8వ వార్డు ప్రజలు.

# గాంధీ నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం

**- దాతలు:ములుగు మల్లేష్-అలివేల దంపతులు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదానం దాతలు ములుగు మల్లేష్ అలివేల దంపతులు.ఈ అన్న దానం కార్యక్రమంలో భక్తులు,ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



# హీరోగా లోకేష్ కనగరాజ



దక్షిణాది సినిమా ప్రపంచంలోని టాప్ డైరెక్టర్లలో లోకేష్ కనగరాజ్ ఒకరు. వరుస హిట్లతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన నగరం సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన లోకేష్.. ఆ తర్వాత ఖైదీ, విక్రమ్, జైలర్ వంటి చిత్రాలతో కలెక్షన్స్ సునామి సృష్టించారు. ఇటీవలే కూలీ సినిమాతో మరో సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఇక త్వరలోనే ఖైదీ సీక్వెల్ రూపొందించనున్నారు. విజయ్, కమల్ హాసన్, రజినీకాంత్ వంటి స్టార్ హీరోలతో అద్భుతమైన చిత్రాలను రూపొందించారు. ఇన్నాళ్లు దర్శకుడిగా అదరగొట్టిన లోకేష్.. ఇప్పుడు హీరోగా మారనున్నారు. దీంతో హీరోగా ఆయన తొలి ప్రాజెక్ట్ పై మంచి హైప్ ఏర్పడింది. ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ కోసం అడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ధనుష్ హీరోగా కెప్టెన్ మిల్లర్ వంటి సినిమాతో హిట్ అందుకున్న డైరెక్టర్ అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వంలో లోకేష్ కనగరాజ్ హీరోగా నటిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో లోకేష్ సరసన మలయాళీ చిన్నది మిర్నా మీనన్ కథానాయికగా నటించనుందని సమాచారం. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మిర్నా మీనన్ తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితమే. ఆది సాయి కుమార్ క్రేజీ ఫెల్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజా ఆ తర్వాత అల్లరి నరేష్ హీరోగా వచ్చిన ఉగ్రం సినిమాలో కనిపించింది. కానీ ఈ రెండు సినిమాలతో మిర్నాకు అంతగా గుర్తింపు రాలేదు. ఇన్నాళ్లు తమిళం, మలయాళంలో వరుస సినిమాల్లో నటిస్తుంది. తాజాగా లోకేష్ కనగరాజ్ సరసన ఛాన్స్ కొట్టేసింది ఈ అమ్మడు. సన్ పిచర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

# అత్తమ్మ చేసిన మంచి పని గురించి చెబుతూ చిరు ఎమోషనల్





తెలుగు సినిమా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, స్వర్గీయ అల్లు రామలింగయ్య భార్య శ్రీమతి కనకరత్నమ్మ ఆగస్ట్ 30 ఉదయం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె, తెల్లవారు జామున 2 గంటల సమయంలో కన్నుమూ శారు. చిరంజీవి భార్య సురేఖకు ఆమె తల్లి కాగా, కనకరత్నమ్మ మృతితో అల్లు, మెగా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఇక ఆమెకి నివాళులు అర్పించేందుకు మెగా హీరోలు అందరు వచ్చారు. పలువురు సినీ ప్రముఖులు సైతం అల్లు అరవింద్ ఇంటికి వచ్చి కనకరత్నమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఇక మెగాస్టార్ చిరంజీవి అయితే ఉదయం నుంచి అక్కడే ఉన్నారు .ఆమె అంతిమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతేకాక, తన అత్తమ్మ పాడెను స్వయంగా మోసారు.ఇంతటి బాధాకర పరిస్థితిలో కూడా చిరంజీవి చూపిన సామాజిక బాధ్యత ఎంతగానో ప్రేరణనిచ్చే విధంగా మారింది. ఓ హాస్పిటల్ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి మాట్లాడుతూ, "అత్తగారు కన్నుమూశారని తెల్లవారుజామున సమాచారం వచ్చింది. ఆ సమయంలో మా బ్లడ్ బ్యాంక్ అధినేత స్వామి నాయుడుకు కాల్ చేసి ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో టెక్నిషియన్స్ ని కనుక్కోమని చెప్పాను. ఈ లోపు నేను ఆవిడ ఐ డొనేషన్ కి అంతా రెడీ చేస్తాను అని చెప్పడం జరిగింది. అయితే వాళ్లు రెడీగా ఉంటారు వస్తారు అని చెప్పడంతో నేను వెంటనే అరవింద్ కు కాల్ చేసి ఇలా ఇవ్వాలి అని అనుకుంటున్నాను అని చెప్పాను.నాకు అత్తమ్మమాట్లాడుతూ, "అత్తగారు కన్నుమూశారని గారికి, మా అమ్మ గారికి మధ్య ఒక సారి ఇదే విషయంపై చర్చ జరగగా, అప్పుడు ' మీరు ఇస్తారా' అని అడిగాను. కాలి బూడిద అయ్యే శరీరానికి చచ్చిపోయాక ఏం చేస్తాం అలాగే నీ ఇష్టం ఇచ్చేద్దాం అన్నారు. 'అవయవదానం గురించి మా అత్తమ్మ ఎక్కడా సంతకం పెట్టలేదు కానీ నాకు ఆ మాటే ప్రతిజ్ఞ లాగా అనిపించింది. ఇదే విషయమై 'ఏం చేయమంటావ్' అని అరవింద్ ను అడిగితే ఓకే అని అనడంతో, ఆమె కళ్లను తీసి ఆస్పత్రికి పంపించాం అని చిరంజీవి చెప్పుకొచ్చారు.అంతేకాక చిరంజీవి తన మొబైల్‌లో ఉన్న ఐ డొనేషన్‌కు సంబంధించిన ఫోటోలను కూడా మీడియాకు చూపించారు. ఈ సంఘటనపై పలువురు ప్రముఖులు స్పందిస్తూ, కనకరత్నమ్మ గారి సేవా భావాన్ని, చిరంజీవి తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడుతున్నారు.

# శీలావతి బాధితురాలు నేరస్తురాలు ఒక లెజెండ్




గమ్యం, కంచె, కృష్ణం వందే జగద్గురుం, గౌతమిపుత్ర శాతకర్ణి' వంటి విజయవంతమైన చిత్రాల ద్వారా తెలుగువారికి దర్శకుడు క్రిష్ జాగర్లమూడి సుపరిచితుడు. తాజాగా ఆయన తీసిన 'ఘాటీ' సినిమా వచ్చే వారం విడుదల కానుంది. ఆంధ్రా– ఒడిశా సరిహద్దులో జరిగే గంజాయి రవాణా ఇతివృత్తంగా రూపొందించిన ఈ సినిమాలో అనుష్కా ప్రధానమైన పాత్ర పోషిస్తున్నారు. దర్శకుడిగా తన ప్రస్థానం గురించి.. 'ఘాటీ' గురించి 'నవ్య'కు క్రిష్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.'ఘాటీ' వెనకున్న కథ..'ఘాటీ' అనేది సంస్కృతంలో 'ఘట్ట' అనే పదం నుంచి పుట్టింది. 'ఘాటీ' అనే కొండల్లో ఉండే లోతైన దారి అని అర్థం. ఆంధ్రా– ఒడిశా సరిహద్దుల్లోని కొండల్లో జరిగే కథ ఇది. ఈ కొండల అంచుల్లో చాలా గ్రామాలు ఉంటాయి. ఇక్కడ 'శీలావతి' అనే ప్రత్యేకమైన గంజాయి లభ్యమవుతుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఏటా వేల కోట్ల రూపాయల గంజాయి ఇక్కడ నుంచి అనేక ప్రాంతాలకు సరఫరా అవుతుంది. ఈ గ్రామాల్లో నివసించేవారే దీన్ని సరఫరా చేస్తారు. వీరి పూర్వీకులు బ్రిటిష్ వారి సమయంలో కొండల్లో రోడ్లు వేసేవారు. ఎంత ఎత్తయిన కొండనైనా సునాయాసంగా ఎక్కగలుగుతారు. వీరికి ఆ కొండల ఆనుపానులన్నీ తెలుసు. వీరిని 'ఘాటీలు' అని కూడా పిలుస్తారు. ఒక్కొక్క ఘాటీ 100 నుంచి 150 కేజీల గంజాయిని భుజం మీద మోస్తారు. ఈ నేపథ్యంలోని కథ కాబట్టి దీనికి 'ఘాటీ' అని పేరు పెట్టాంకథకు మూలం కొవిడ్‌కు ముందు రచయిత చింతకింద శ్రీనివాసరావుగారు నాకు ఈ కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. ఎందుకంటే గంజాయి ఒక సామాజిక సమస్య. మీరు గమనిస్తే నా సినిమాల ఇతివృత్తాలన్నీ ఆయా కాలాల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. గంజాయి అనేది ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య కాబట్టి దీనిపై సినిమా తీయాలనుకున్నా. అంతే కాకుండా స్వీటీ (అనుష్కా)తో నేను ఒక సినిమా చేయాల్సి ఉంది. అప్పుడప్పుడు తను... 'సరోజ 2 చేద్దామా' అని సరదాగా అడుగుతూ ఉండేది. ఈ కథ విన్నప్పుడు దానిలో శీలావతి పాత్రకు అనుష్కా అతికినట్లు సరిపోతుందనిపించింది. మేము యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు సినిమాలు తీయాలనుకున్నాం. రాజీవ్‌రెడ్డి గారికి, మా నాన్న జాగర్లమూడి సాయిబాబా గారికి ఈ కథ చెప్పినప్పుడు– వారిద్దరికీ కథ బాగా నచ్చింది. దాంతో స్క్రిప్ట్‌వర్క్ ప్రారంభించాను. అందుకే అనుష్క... ఈ కథలో శీలావతి ఒక అద్భుతమైన పాత్ర. తను చల్లగా వీచే కొండగాలి లాంటిది. కానీ అవసరమైనప్పుడు తానే కొండగా మారుతుంది. ఒక అందమైన జీవితాన్ని జీవించే శీలావతి... ముందు బాధితురాలిగా మారుతుంది. ఆ తర్వాత తానే ఒక నేరస్తురాలు అవుతుంది. ఆ నేరస్తురాలు ఒక లెజెండ్‌గా మారుతుంది. ఈ పరిణామక్రమానికి అనుష్కా మాత్రమే న్యాయం చేయగలదనిపించింది. ఈ నేపథ్యంలోని కథ కాబట్టి దీనికి 'ఘాటీ' అని జీవితంలో కూడా ఆమె మృదు స్వభావి. మంచి మనిషి. అదే సమయంలో అవసరమైనప్పుడు చాలా దృఢంగా కూడా ఉంటుంది. అందుకే ఆమెను ఎంచుకొన్నాను. నేను స్వతహాగా కథకుడిని. మనుషుల కథను చెప్పటం నాకు ఇష్టం. 'వీరమల్లు' అయిన తర్వాత 'ఘాటీ' తీద్దామనుకున్నాను. కానీ షెడ్యూల్స్ మారిపోవటంవల్ల 'వీరమల్లు' పూర్తి చేయలేకపోయాను. 'ఘాటీ' కథ అప్పటికే నా దగ్గర ఉంది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. నా ప్రతి సినిమాలోనూ పాత్రలు కొత్తగా ఉంటాయి. ప్రతి పాత్రకూ ఒక జర్నీ ఉంటుంది. దానిని పట్టుకుంటే అద్భుతమైన పాత్ర ఆవిష్కృత మవుతుంది. 'ఘాటీ' విషయానికి వస్తే... అదొక ప్రపంచం. ఇప్పటిదాకా ఎవరూ చూడని, చెప్పని ప్రపంచం. దీనిలో శీలావతిగా అనుష్కా, దేశిరాజుగా విక్రమ్ ప్రభు, విశ్వదీప్ అనే పోలీస్ అధికారిగా జగపతిబాబు కనిపిస్తారు. కుందుల నాయుడు, కుష్టాల నాయుడు అనే ప్రతికూల పాత్రలు ఉంటాయి. ఈ పాత్రలన్నింటిలోనూ పొరలు పొరలుగా కోణాలుంటాయి. ఇవన్నీ ఒక దాని తర్వాత ఒకటి బయటకు వస్తుంటే చాలా ఎక్సైటింగ్‌గా అనిపిస్తుంది.నిజమైన లొకేషన్లే ఇష్టం నా ఉద్దేశంలో వీఎఫ్‌ఎక్స్ అంటే సినిమాకు మేకప్ వేయటం. నేను అవసరమైనప్పుడే వీఎఫ్‌ఎక్స్‌లు ఉపయోగిస్తాను. ఈ సినిమాలో చాలా తక్కువ వాడాం. వీలైనంత వరకు నిజమైన లొకేషన్లలోనే షూటింగ్ చేయటానికి ఇష్టపడతా! 'కంచె, గౌతమిపుత్ర శాతకర్ణి' వంటి సినిమాల్లో కూడా యుద్ధాలకు నిజమైన లొకేషన్లే వాడాను. అంతఃచక్షువులతో చూసినాకు రాయటం చాలా ఇష్టం. ఏదైనా కథ రాసేటప్పుడు కలిగే తృప్తి భిన్నంగా ఉంటుంది. కొన్నిసార్లు ఎంత ప్రయత్నించినా ఏమీ రాయలేం. కష్టపడి.. కష్టపడి రాయాల్సి వస్తుంది. ఇలా ఈ రాసే ప్రక్రియ పూర్తయ్యేలోగా... మొత్తం సినిమాను ముందుగానే చూసేస్తాం. దర్శకుడు అంతఃచక్షువులతో చూసి ప్రేక్షకులకు బాహ్యచక్షువులతో చూపిస్తాడు

# ముగ్గురు పిల్లలను కనాలని ఉంది





ప్రస్తుతం పెళ్లి చేసుకున్నవారు ఒకరు లేదా ఇద్దరు పిల్లలు చాలు అంటున్నారు. అంతకు మించి అసలు ఆలోచనే లేదంటున్నారు. అయితే బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ మాత్రం చాలా డిఫరెంట్ గా ఆలోచిస్తోంది. శ్రీదేవి నట వారసురాలిగా ధడక్ సినిమా తో హీరోయిన్ గా బాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయమైంది జాన్వీ. ఆ తర్వాత పలు సూపర్ హిట్ సినిమాలతో తల్లికి తగ్గ తనయ అనిపించుకుంటోంది. ఎన్టీఆర్ తో కలిసి దేవర సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను కూడా పలకరించిందీ అందాల తార. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తోంది. కాగా జాన్వీ నటించిన లేటెస్ట్ సినిమా పరం సుంది. సిద్దార్థ్ మల్హోత్రా ఇందులో హీరోగా నటించాడు. ఆగస్టు 29వ తేదీన థియేటర్లలో రిలీజైన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న ఆమె తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే సందర్భంగా తన పెళ్లి, పిల్లల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరలవుతున్నాయి.'నేను పెళ్లి చేసుకున్న తరువాత ముగ్గురు పిల్లలను కనాలని అనుకుంటున్నాను. ఎందుకంటే మూడు నా లక్కీ నంబర్?. అంతేకాదు నా పిల్లల్లో ఇద్దరు గొడవ పడుతున్నప్పుడు, మూడో బిడ్డ వాళ్లలో ఒకరికి సపోర్ట్ గా ఉంటారు. సందర్భాలను బట్టి ఈ సపోర్ట్ మారుతూ ఉంటుంది. ఈ విధంగా నా బిడ్డలందరికీ ఒక తోడు, సపోర్టు దొరుకుతుంది' అని జాన్వీ చెప్పుకొచ్చింది. కాగా జాన్వీ కపూర్ తన పెళ్లి, భర్త గురించి మాట్లాడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో పలుమార్లు ఇదే తరహా కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. జాన్వీ కపూర్? తన భర్త, ముగ్గురు పిల్లలతో కలిసి తిరుపతిలో సెటిల్ అవ్వాలని కోరుకుంటున్నట్లు సందర్భంలో చెప్పుకొచ్చింది.

# పడిన చోటే లేచాడయ్యా అది నాగవంశీ అంటే



ఇండస్ట్రీ.. ఒక మాయాజాలం. ఇక్కడ ఒకసారి హిట్ వస్తే.. మరొకసారి ఫ్లాప్ వస్తుంది. ఎవరు హీరో అవుతారో.. ఎవరు జీరో అవుతారో చెప్పడం కష్టం. అది కేవలం నటీనటులకే వరిస్తుంది అనుకుంటే పొరపాటే. డైరెక్టర్లు, నిర్మాతలు కూడా అలాంటి పరిస్థితిలు ఎదుర్కొన్నవారే. అందులో ఒకరు సూర్యదేవర నాగవంశీ. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై హిట్ సినిమాలు తీస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైనా గుర్తింపును తెచ్చుకున్నాడు. అసలు ప్రమోషన్స్ ను నిర్మాత రావడం అనేది నాగవంశీ దగ్గరనుంచే మొదలయ్యిందని చెప్పొచ్చు.నాగవంశీ ఏది మనసులో దాచుకోడు. అక్కడ మాట.. ఇక్కడ మాట అనేది ఏది ఉండదు. నిర్మొహమాటంగా ఏది అనిపిస్తే అది చెప్పేస్తాడు. అది కొన్నిసార్లు విమర్శలు తీసుకొచ్చినా కూడా ఆ ముక్కుసూ టితనాన్ని మాత్రం వదులుకోడు. ఇక ఈ ఏడాదిలో సితార హిట్స్ తక్కువ.. పరాజయాల ను ఎక్కువ అందుకుంది. ముఖ్య ంగా నాగవంశీని ముంచేసింది వార్ 2. తెలుగు రైట్స్ ను నాగవంశీ ఎంతో భారీ ధరకు కొనుగోలు చేశాడు. డబ్బింగ్ సినిమాకు అంత అవసరం లేదు అని చెప్తున్నా.. ఎన్టీఆర్ మీద నమ్మకంతో నాగవంశీ వార్ 2 ను కొన్నాడు. ఎన్నో అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా భారీ పరాజయాన్ని అందుకుంది. ఈ సినిమా ద్వారా నాగవంశీ చాలా నష్టపోయాడు.సరే వార్ 2 నుంచి కోలుకోవడానికి కింగ్డమ్ ఉందిగా.. అది అయినా తనను గట్టెక్కిస్తుంది అనుకుంటే.. అది మరింత కూరుకుపోయేలా చేసింది. దెబ్బ మీద దెబ్బ.. వేరేవాళ్లు అయితే కోలుకోవడానికి చాలా సమయం పట్టేది. కానీ, అక్కడున్నది నాగవంశీ. ఎన్ని విమర్శలు వచ్చినా.. సోషల్ మీడియా నుంచి వెళ్ళిపోయాడు అన్నా.. సినిమా వాయిదా వేశాడు అని ట్రోల్ చేసినా.. చెక్కు చెదరని నవ్వుతో గట్టి కౌంటర్ వేసి.. ట్రోలర్స్ కు షాక్ ఇచ్చాడు. అంతేనా.. పడిన చోటే నిలబడాలని.. డబ్బింగ్ సినిమాతో పోగొట్టుకున్న పేరు, లాభాలు.. అదే డబ్బింగ్ సినిమాతో రాబట్టుకోవాలని ప్రయత్నించి సక్సెస్ అయ్యాడు. మలయాళ డబ్బింగ్ సినిమా లోక తెలుగు రిలీజ్ హక్కులను నాగవంశీ సొంతం చేసుకొని తెలుగులో సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై రిలీజ్ చేశాడు. మలయాళంలో సూపర్ హిట్ టాక్ అందుకున్న ఈ సినిమా తెలుగులో కొత్త లోక పేరుతో రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తుంది. సెప్టెంబర్ 5 వరకు పెద్ద సినిమాలు లేవు. అప్పటివరకు కొత్త లోక థియేటర్ లో ఉంటుంది. ఇక కలక్షన్స్ కూడా ఓ రేంజ్ లోనే వస్తున్నట్లు తెలుస్తోంది. అలా నాగవంశీ కొత్త లోకతో గట్టెక్కాడు. ఇక దీంతో.. పడిన చోటే లేచాడయ్యా.. అది నాగవంశీ అంటే అని కామెంట్స్ పెడుతు న్నారు. ఇక ఇది కాకుండా నాగవంశీ లిస్ట్ లో మాస్ జాతర ఒకటి ఉంది. అది కూడా త్వర లోనే రిలీజ్ కు రెడీ అవుతోంది. మరి నాగవంశీ డబ్బింగ్ సినిమాలతో కాకుండా తెలుగు సినిమాతో హిట్ ఎప్పుడు కొడతాడో చూడాలి.

# నవ్వులు పూయించేలా 'లిటిల్ హార్ట్స్' ట్రైలర్




90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ మౌళి తనుజ్, శివాని నాగరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'లిటిల్ హార్ట్స్'. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సాయి మార్తాండ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య హాసన్ నిర్మించిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు, వంశీ నందిపాటి థియేటర్లలో విడుదల చేస్తున్నారు. సెప్టెంబర్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. జియో సిమ్ రాకముందు జరిగిన కథగా ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. సైనిక్‌పురిలో నివసించే అఖిల్, వాయుపురిలో ఉండే కాత్యాయని మధ్య సాగే ప్రేమకథ ఇది. చదువులో వెనుకబడిన విద్యార్థులైన వీరి ప్రేమకు ఇరు కుటుంబాల నుండి ఎదురైన అభ్యంతరాలు, చివరికి అఖిల్, కాత్యాయని ఒక్కటయ్యారా లేదా అనే అంశాలతో ఈ కథ నడుస్తుంది. ట్రైలర్ చూస్తుంటే, ఇందులో కామెడీతో పాటు ఎమోషనల్ సీన్స్ కూడా ఉన్నాయని తెలుస్తోంది.రాజీవ్ కనకాల, ఎస్.ఎస్. కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్ వంటి ప్రముఖ నటులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. సింజిత్ యెర్రమల్లి సంగీతం అందించగా, సాయి మార్తాండ్ రచన, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమాలోని సంభాషణలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయని తెలుస్తోంది.